Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 50

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 22-5-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, వ్యాసాలు ఎన్నో ఉన్నాయి!! విడువకుండా ప్రతివారము చదవండి.

వీలైతే మండలిలో కాశ్మీర్ పైచర్చ కుస్పష్టత కనిపిస్తోంది

పశ్చిమ ఇరియన్, లావోస్ సమస్యలను కాదని కాశ్మీర్‌కు ప్రాధాన్యమివ్వడం అవాస్తవికమని విజ్ఞులవిమర్శ

సభ్యత్వ రాజ్యాల ప్రతినిధులతో అధ్యక్షుడు థ్యాంగ్ సంప్రతింపులు

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడి, వారిపత్ని శ్రీమతి జాక్విలిన్ వైట్ హౌస్‌లో నోబెల్ బహుమతులు పొందిన ప్రముఖ రచయితలకు ఈమధ్య విందుచేశారు. నవలారచయితి శ్రీమతి పెరల్ బక్, కవి రాబర్ ఫ్రాస్ట్ ప్రభృతులు వాళ్లున్నారు. ఈ విందుకు మొత్తం 175 మంది అతిథులు హాజరైనారు.

విశ్వరాజ్యసమితి (న్యూయార్క్), మే 22:

కాశ్మీర్ సమస్యపై చర్చ లేదా విషయంలో భారత్, పాకిస్తాన్ వైఖరులకు రాజీగా జూన్ ప్రథమార్థంలో భద్రతా మండలి సమావేశం కావడానికి నిర్ణయం జరగవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది. వీలైతే అసలు చర్చే జరగకపోవచ్చుననీ, కానిపక్షాన ఈ వాయిదా వేస్తారనీ విమర్శజ్ఞులు తెలియజేస్తున్నారు.



పశ్చిమ ఇరియన్, లావోస్ సమస్యలు తీవ్రరూపం ధరించి వుండగా మండలి అత్యవసరంగా పరిశీలించవలసిన సమస్యగా కాశ్మీర్ పరిగణించబడదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

కాశ్మీర్‌ను అత్యవసరంగా పరిష్కరించవలసిన సమస్యగా చేసే వాదనలు అస్వాభావికమైనవీ, కృత్రిమమైనవనీ వీరంటున్నారు.

ఇక ఇలావుండగా ఆసియా-ఆఫ్రికా రాజ్యాలను భారత్ పై పురికొల్పడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తూవున్నది. ఆసియా-ఆఫ్రికా ప్రతినిధి సమక్షంలో భారత్, పాకిస్తానులు సంప్రతింపులు జరపాలనే జ్ఞప్తుల్లాభాన్ ప్రతిపాదనను భారత్ తోసిపుచ్చడం, ఆసియా ఆఫ్రికాలలో భారత్ విశ్వాసపరిమితి కారణమని పాకిస్తాన్ ప్రచారం చేస్తూవున్నది.

కాశ్మీర్ పై భద్రతామండలి సమావేశాలు జరగటంపట్ల భారత్ విముఖత సూచించడాన్ని కమ్యూనిస్టు రాజ్యాల వారు హర్షించడంలేదు. అధికసంఖ్యాక మండలుల పాశ్చాత్యరాజ్యాలు తమ కోరికనాన్నప్పుడు మండలి సమావేశం జరిపించగలవని యిప్పుడు రూఢి అయినట్లయితే కమ్యూనిస్టు రాజ్యాలు పట్టుపడగలవని, కోరినప్పుడు అని మండలి సమావేశాలను నిర్వహించు సామ్యవాద పాలకుల అభిప్రాయమనుకున్నారు.

పాకిస్తాన్ వ్యతిరేకత

విశ్వరాజ్య సమితి (న్యూయార్క్), మే 21: కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో చర్చను జూన్‌మాసాంతం వరకు వాయిదా వేయవలసిందని భారత్ కోరినట్లు భద్రతా మండలి అధ్యక్షుడు ఆయిదా వేయవలసిందని భారత్ కోరినట్లు భద్రతా మండలి అధ్యక్షుడు ధృవపరచింది.

మండలి అధ్యక్షుడు డా॥ థియాంగ్‌కు భారతప్రతినిధి శ్రీ పి. ఎస్. ఝా మే 18-వ తేదీన వ్రాసిన లేఖలో పై అభ్యర్థన కలదని అధ్యక్షుడి కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు.

తన విషయమై తోటి పశ్చిమ్యులతో కాశ్మీర్ థియాంగ్ సంప్రతిస్తున్నారని ఒకటి రెండురోజులలో తుదినిర్ణయం చెయ్యగలరని అయన తెలియజేశారు.

కాశ్మీర్ పై చర్చను ఎవ్వరెంగానూ వాయిదావెయ్యరాదని పాకిస్తాన్ వర్గాలు వాదిస్తున్నవి.

మే 17-వ తేదీనే సమావేశం జరగాలని పాకిస్తాన్ కోరింది. అయితే భారత్ విరసనతెల్పగా మే 28-వ తేదీకి మార్చింది.

ప్రస్తుతం పై తేదీలో మార్పులేదని థియాంగ్ ప్రతినిధి అన్నారు.

పశ్చిమ ఇరియన్‌లో ఒక పట్టణం ఇండోనీషియన్ సేనల వశం

పతాక స్థాపన: పౌరుల ఖాళీకి, డచ్చి గవర్నర్ ఉత్తర్వు: ఫాక్‌ఫాక్ వద్ద హాలెండ్ నౌకల నిర్బంధం

సింగపూర్, మే 22:

పశ్చిమ ఇరియన్‌కు డచ్చి వలసపాలననుంచి విముక్తి కలిగించేందుకు వెళ్ళిన ఇండోనీషియా గెరిల్లాలు అక్కడ ఒకప్రదేశాన్ని ఆక్రమించి విజయపతాకను ప్రతిష్ఠించినట్లు జకార్తా రేడియో రాత్రి ప్రకటించింది.

మక్‌స్సార్‌లోని పశ్చిమ ఇరియన్ విమోచన కార్యకలాప సైనిక ప్రధాన కార్యాలయంనుంచి ఈ సమాచారం అందినట్లు ఆరేడియో చెల్లడించింది.

శనివారంనాడు గెరిల్లాలు మూరాకి సమీపంలోని 'లెర్మిజా బాండ్' అనే పట్టణంలోని డచ్చిసైనిక స్థావరాన్ని ముట్టడించారు. ఆ స్థావరరక్షకులను వీడగొట్టి ఆ పట్టాన్ని ఆక్రమించుకొన్నారు. పశ్చిమ ఇరియన్‌లో ఒంప్రథమం అక్కడ ఎగుపు తెలుపు రంగుల ఇండోనీషియా పతాకాన్ని ఎగురవేశారు. ఆ ప్రాంతపు డచ్చి గవర్నరు స్థానికులను సురక్షిత ప్రదేశాలకు వెళ్ళిపోవలసిందిగా వుత్తరువు చేశారు.

ఫాక్ ఫాక్ వద్దవున్న డచ్చి నౌకాబలానికి కూడా ఇండోనీషియా గెరిల్లాలు చాలా నష్టం కలిగించారు, అని జకార్తా రేడియో ప్రకటించింది.

ఉథాంట్‌కు డచ్చి ప్రభుత్వ విజ్ఞప్తి

ఇది ఇట్లా వుండగా, ఇరియన్‌లో కయ్యానికి కాలుదువ్వే చర్యలు కట్టిపెట్టవలసిందిగా ఇండోనీషియాను కోరవలెనని డచ్చి ప్రభుత్వం సమితి ప్రధాన కార్యదర్శిని అర్థించింది.

డచ్చిప్రధాని అచార్య జాన్‌డిక్వే శ్రీ థాంట్‌కు ఈ అభ్యర్థనతో ఒక ఉత్తరం వ్రాశారు. అది నిన్న విడుదల చేయబడింది. ఇండోనీషియా పారామాట్ సైనికులు ఇటీవల పశ్చిమ ఇరియన్‌లో దిగటం, ఇండోనీషియా బుద్ధిపూర్వకంగా పన్నిన్నదమైన దురాక్రమణ చర్యలో భాగమేనని, ఈ విషయంలో సమితి అవధులలో ఇంకో చర్య తీసుకోవటమూ అని తమ ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ శ్రీ డి క్వే లేఖలో వ్రాశారు. ఇరియన్‌లో దురాక్రమణ చర్యలు ఇంకా జరగకుండా చేసేటందుకు సమితి పరిశీలకులను పంపవలెనని కూడా ఆయన మళ్ళీ లేఖలో కోరారు.

'అవసరమైతే సైన్యం అంతా దిగుతుంది'

ఇరియన్‌కు డచ్చి వారి మరిచి విముక్తి కలిగించటం స్వల్పంద సైనికుల వల్ల కాకపోతే పాయుధబలాల సన్నిహితమే రంగంలో దింపుతామని ఇండోనీషియా రక్షణ మంత్రి జనరల్ అబ్దుల్ హారిస్ నాసుషన్ అన్నారు.

4200 మంది యువకుల యువతులతో కొత్తగా ఏర్పడిన విద్యార్థి పటాలాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జనరల్ నాసుషన్ ఇంకా ఇట్లా అన్నారు: పశ్చిమ ఇరియన్‌కు స్వచ్ఛంద సైనికులను ఆకాశ మార్గాలా, సముద్ర మార్గాలా పంపుతూనే వుంటాము. గత 6 వారాలలో ఇరియన్ యువకులు అనేకమంది వారి వారి గ్రామాలకు తిరిగి, డచ్చివారి పై తిరుగుబాట్లు సాగించటం ప్రారంభించారు. ఇక విక్షణంలో పశ్చిమ ఇరియన్ ఇండోనీషియాలో కలిసిపోతుంది.

విమాన వాహక నౌకరవాణా

పశ్చిమ ఇరియన్‌కు విమాన వాహక నౌకను పంపే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని డచ్చి రక్షణశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు:

'కారెల్ డోర్మన్' అన్న ఆ నౌకను ఇరియన్‌కు పంపటం అత్యావసరం కాకపోయినా, ఉపయోగకరం వుంటుందని హాలాండ్ ఇండియాలోని నౌకాదళ ప్రతినిధి అన్నట్లు ఒకవార్త వెలువడింది. దానిని పురస్కరించుకొని రక్షణశాఖ ప్రతినిధి ఈ ప్రకటన చేశారు.

మధురలోని 9 పిల్లల నల్లమందు స్వాధీనం

మధుర, మే 22: పోలీసులు నిన్న నగరంలోని ఒక రెస్టు హౌస్‌పై దాడిజరిపి రు. 10 వేలు విలువగల 9 పిల్లల నల్లమందును స్వాధీన పరచుకున్నారు. సేలం వాస్తవ్యులయిన ఒక స్త్రీ, ఒకపురుషుణ్ణి అరెస్టు చేశారు. వారిద్దరినీ మేజిస్ట్రేటు ముందు హాజరు పరిచారు.

నిరాయుధీకరణపై రాజీకి బర్మా, అరబ్ రిపబ్లిక్ సూచనలు

మొదటి, రెండవ ఘట్టాల తనిఖీలపై రష్యా అమెరికాలు సమాధానపడాలని అభ్యర్థన

సభాధ్యక్షుల బాధ్యతపై భారత్ హితవు

జెనీవా, మే 21: అంతర్జాతీయ అజమాయిషీ కింద నిరాయుధీకరణ కొనసాగించడం గురించి, నిరాయుధీకరణ ప్రథమదశ గురించి 17 రాజ్యాల మహాసభలో ఏర్పడిన ప్రతిష్ఠంభనను తొలగించేందుకు బర్మా, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లు నిన్న కొత్త సూచనలు చేసినవి.

నిరాయుధీకరణ ఒప్పందంలో చేర్చిన్న మూడు దశలలోను మొదటి ఘట్టం విషయంలో రష్యా సూచించిన తనిఖీ ఏర్పాట్లకు పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించాలనీ, ఇందుకు ప్రతిఫలంగా రెండవఘట్టంలో పాశ్చాత్యరాజ్యాలు సూచించిన అజమాయిషీ ఏర్పాట్లకు రష్యా సమ్మతించాలని బర్మాప్రతినిధి శ్రీ జెమ్స్ బారింగ్టన్ సూచించారు.

అమెరికా రష్యాలు విదేశీ స్థావరాలలోని తమ బలగాన్ని మరుసు మూడింట ఒకవంతు తగ్గించుకోవడం సాధ్యం కాదని అని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ అబ్దుల్ పట్టా హ్ సభ్యులను ప్రశ్నించారు.

అస్త్రాలను కొనిపోయే సాధ్యం తగ్గింపు విషయమై ఆలోచించారా? అని కూడా ఆయన అడిగారు.

భారత్ ప్రతిపాదన

ఇదివరకు మూడుఘట్టాల ప్రణాళికలో మొదటి ఘట్టాన్ని ముగించిన మీదట శాంతి సమితిని ఏర్పాటుపై సభ్యులు (శ్రీ జీన్ (శ్రీ జోరిన్) చర్చించవలసిందని భారత ప్రతినిధి శ్రీ కృష్ణమేనన్ సూచించారు.

ప్రణాళికతో కూడిన ఉపసంఘాలు సాంకేతిక విషయాలను పరిశీలించాలనీ పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనలను తటస్థ రాజ్యాల ప్రతినిధులలో అధికాంశం ఆమోదించారు. రష్యా మటుకు అంగీకరించడం లేదు.

నిరాయుధీకరణ సాధించిన మీదట వివాదాల పరిష్కారానికి బలప్రయోగానికి ప్రత్యామ్నాయం వున్నదని నిరాయుధీకరణ మహాసభ హామీ యివ్వవలసి వుంటుందని అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ కోరారు.

నిరాయుధీకరణ వివాదాల పరిష్కారం వాటి ముప్పు కంటే రెండు వైపులు వంటి పనిచేస్తాయి.

రష్యా వైఖరి వివరణ

పోలెండ్ ప్రతినిధి శ్రీ వాలెరియన్ జోరిన్ మాట్లాడుతూ తమ నిరాయుధీకరణ పథకం రెండవఘట్టం వివరాలను తెలియజేశారు.

వ్యవస్థీకృత ఆయుధాల నిషేధం, రద్దు ఈ ఘట్టం లక్ష్యమన్నారు.

మొదటి ఘట్టం విషయంలో నూ, ఆ తరువాయి తనిఖీల విషయంలోను రష్యా, అమెరికాల దృక్పథాలలో తీవ్ర వ్యత్యాసం వున్నట్లు చర్చలలో వెల్లడియైనది.

క్షిపణులు, క్రమి ఆయుధాల నిషేధావశ్యకతను కెనడా ప్రతినిధి జనరల్ ఎస్. ఎల్. ఎమ్. బర్న్స్ వివరించారు.

భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ తన ప్రసంగంలో ఆయుధాలను బాగా తగ్గించుకోవాలని ప్రతిపాదనలు చేసేవారు తనిఖీలకు మార్గాలు కూడా వాటితో పాటే సూచించాలన్నారు.

ఆయుధ నిర్మాణంలో పోటీ వలన శాంతి స్థాపనలో పోటీకి ప్రపంచం ఉద్యమించాలని ఆయన హితవు చెప్పారు.

నిర్మూలించబడిన ఆయుధాల విషయంలో రష్యా, అమెరికాల మధ్య విభేదాలు లేవనీ, ఉన్న వాటిపై తీవ్ర గురించే అభిప్రాయభేదం వున్నదని అన్నారు.

ఆయుధ నిర్మాణాలపై నిరవధిక తనిఖీకి రష్యా అంగీకరిస్తున్నదంటూ ఇందువల్ల ఎక్కువ ఆయుధాలను కాని, దళాలను కాని రహస్యంగా వుంచడం అరికట్టబడుతుందన్నారు.

నిరాయుధీకరణ కార్యక్రమం అమలు కొనసాగుతున్న కొద్దీ తనిఖీ మండలం విస్తరింపజేయడం భారత్ అభిమతమై వున్నదని వివరించారు. ఈ విషయమై డీన్, జోరిన్‌లు ఆలోచించదగునన్నారు.

కిరాచీలో దిగిన ఫిజో అదృశ్యం

'డాన్' పత్రిక కథనం

రావల్పిండి, మే 21: వాయిస్రాయిస్ ఫిజో నిన్న కరాచీలో దిగిన వెంటనే అదృశ్యమైపోయాడని 'డాన్' పత్రిక నేడు ప్రకటించింది.

ఫిజో, తాను మెట్రోపోల్ అనే హోటల్‌లో వుండబోతున్నట్లు స్థానిక విలేకరులకు తెలియపరిచాడు. కాని గతరాత్రి చాలా ప్రొద్దుపోయేవరకూ అతడు అక్కడికి చేరలేదట. ఎక్కడవున్నదీ అంతుపట్టలేదని ఆపత్రిక పేర్కొన్నది.

లండన్‌నుంచి బయలుదేరేముందు ఫిజో, కరాచీలో తాను కొంతమంది వాళ్ళను కలుసుకోబోతున్నట్లు చెప్పాడు.

పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టే పనులు చేయనివ్వరట

ఫిజో పాకిస్తాన్లో పర్యటిస్తే, పాకిస్తానును ఇరుకులోపెట్టే పనులేవీ జరగనీయదలిస్తే, అటువంటివేవీ పాకిస్తాన్ అధికారవర్గాలు అన్నట్లు పాకిస్తాన్ ప్రెస్ అసోసియేషన్ ఒకవార్త ప్రకటించింది.

పాకిస్తాన్ ప్రభుత్వం ఈవిషయంలో అంధవంగా నిర్ణయం ఏమీ చేయనప్పటికీ, ఇరుగు పొరుగు దేశాలతో తన సంబంధాలన్నవాటిని సరిగా నిలిపేందుకు చేసే పనులకు పాకిస్తాన్ ఫిజోకు ఇవ్వటానికి సిద్ధంగా లేదని వుమని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

ప్రీ-యూనివర్శిటీకి తెలుగులో బోధన

రాజాబహదూర్ వెంకట్రామరెడ్డి స్త్రీలకళాశాలలో ఈఏడాదినుండి ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 22:

ప్రీయూనివర్శిటీ కోర్సులో బోధనాభాషగా తెలుగును ప్రవేశపెట్టిన ఘనత, గౌరవము హైదరాబాద్‌లోని రాజాబహదూర్ వెంకట్రామరెడ్డి స్త్రీల కళాశాలకు దక్కబోతున్నది.

ఈ కళాశాలలో రానున్న విద్యాసంవత్సరమునుండి ప్రీ యూనివర్శిటీ తరగతిలో 'ఆర్ట్సు సబ్జక్టు' తెలుగులో బోధించడానికి ఉద్యమించగా విశ్వవిద్యాలయంవారు అనుమతి ఇచ్చారు.

రాజధానిలోని ఇతర కళాశాలల వలెనే ఈ కళాశాలలో కూడా ఇంటివరకు ప్రీయూనివర్శిటీ తరగతులలో బోధన ఇంగ్లీషులోనే జరుగుతూ వున్నది. 1962-63 విద్యా సంవత్సరము నుండి రాష్ట్రములో బహుశా మొట్టమొదటిసారిగా ఈ కళాశాలలో తెలుగులో బోధనా భాషగా వుండబోతున్నది. అయినే ఇది 'ఆర్ట్సు సబ్జక్టు'కు మాత్రమే పరిమితమై వుంటుందనీ, సైన్సు సబ్జక్టు యధావిధిగా ఇంగ్లీషులోనే బోధింపబడుతాయనీ తెలుస్తున్నది. తెలుగులో సైన్సు గ్రంథాల ప్రామాణికమైనవి ఇంకా వెలువడేవరకు ఈ పద్ధతి అవలంబించవలసి వచ్చినట్లు చెప్పబడుతోంది. అయితే ప్రభుత్వమువారు కాని, విశ్వవిద్యాలయము గాని ప్రత్యేకముగా కృషిచేస్తే అచిరకాలములో ఈ అడ్డంకి కూడా తొలగగలదని విద్యావేత్తలు, తెలుగు భాషాభిమానులు భావిస్తున్నారు.

రానున్న విద్యా సంవత్సరమునుండి స్త్రీల కళాశాలలో ఈ క్రింది సబ్జక్టులలో విద్యాబోధన తెలుగులో జరుగుతుంది: చరిత్ర, పౌరశాస్త్రము, రాజకీయ శాస్త్రము, సమాజ శాస్త్రము. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నవి కూడా.

రాజధానిలో అనేక వున్నత పాఠశాలలు వున్నాయి. వాటిలో చాలా పాఠశాలలో తెలుగులోనే విద్యాబోధన జరుగుతున్నది. ఈ విద్యార్థులు కళాశాలలో చేరినప్పుడు వారికి తెలుగు వండ ఇంగ్లీషులో అలవాటుపడవలసి వస్తే, చాలా ఇబ్బందిగా వున్నది. ఇప్పుడు ఈ ఇబ్బందితొలిగి విద్యార్థులు ఎక్కువగా లాభపడడానికి అవకాశము వుంటుందని భావించబడుతున్నది.

శాసనసభనుండి పరిషత్‌కు ఎన్నికలు

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేడు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమై రాష్ట్రశాసనపరిషత్‌కు శాసనసభ నియోజకవర్గమునుండి ఎన్నుకొనవలసిన స్థానాలకు ఈ క్రింది అభ్యర్థులను నిర్ణయించింది.

శ్రీయుతులు గొట్టిపాటిబ్రహ్మయ్య, మల్లిపూడి పల్నాంధర జ, కె. వెంకటరెడ్డి, వెండికూర్మన్న, అలూ యూనుస్, యం. బి. గౌతం.

శ్రీకాకుళము స్థానిక సంస్థల నియోజకవర్గానికి శ్రీ కొసిన బసవరాజును, విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గానికి శ్రీ యస్. వి. గంగరాజును కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నికలసంఘం ఎన్నికచేసింది.

వరంగల్లులో నామినేషనులు

వరంగల్లు, మే 20: శాసనపరిషత్‌కు వరంగల్లు స్థానిక సంస్థల నియోజకవర్గమునుండి శ్రీయుతులు ఇ. లక్ష్మారెడ్డి, యం. యల్. సి. గంగు సత్యనారాయణ, పి. దామోదరరెడ్డి, కె. రాఘవరెడ్డి నామినేషనులు దాఖలుచేశారు. నామినేషనులు దాఖలుచేయుటకు గడువు నేటితో ముగిసింది.

స్థానిక సంస్థలనుండి పరిషత్‌కు ఎన్నికలు

ప్రదేశ్ కాంగ్రెస్ ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: స్థానిక సంస్థలనుండి శాసనపరిషత్‌కు జరిగే ఎన్నికలకు సంబంధించి ప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఈ క్రింది మంత్రులను ఆయా జిల్లాలకు నియమించింది.

డా॥ యం. యస్. లక్ష్మీనరసయ్య (అదిలాబాద్); శ్రీ యస్. రామచంద్రారెడ్డి (కరీంనగర్); కె. బ్రహ్మానందరెడ్డి (వరంగల్లు); శ్రీ ఎ. బలరామకృష్ణారావు (నిజామాబాద్); మీర్ అహమ్మద్ అలీఖాన్ (మహబూబ్); శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (శ్రీకాకుళము); పి. వి. జి. రాజు (విశాఖపట్నం); శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ యం. ఆర్. అప్పారావు (కృష్ణా); శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి (కడప).

ఫిలిప్పీన్స్‌కు యుద్ధ విమానాలు

హోనోలులు హవాయి, మే 22: హిరామ వైమానికదళ స్థావరం నుంచి సోమవారంనాడు 52 యుద్ధవిమానాలు ఫిలిప్పీన్స్ లోని క్లార్క్ స్థావరానికి బయలుదేరి వెళ్ళినవి.

థాయ్‌లెండ్‌కు పంపబడిన అమెరికా దళాలకు సహాయపడేందుకై ఈ విమానాలు వినియోగించబడుతవి.

అనుమార్థులైన ఉద్యోగుల ఉద్వాసనకు ఉత్తర్వు

ఇంగ్లీషు రానివారి విరమణకు మూడు నెలలు వ్యవధికి అనుమతి

హైదరాబాద్, మే 21:

నూతన పరిస్థితులలో పనిచేయలేకుండా వున్నటువంటివీ, ఇంగ్లీషు రానటువంటివీ ఉద్యోగులకు ఉద్యోగమునుండి విరమించుటకు 1962 మార్చి 31 నుండి మూడునెలలు వ్యవధి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది.

ఈ విధముగా రిటైరు అయ్యే ఉద్యోగులకు పయివేటు సంస్థలలో ఉద్యోగము చేసుకొనటకు అనుమతి ఇచ్చారు.

సమర్థులైనవారని కొద్దుకొందేందుకు వీలుగా ఈ సందర్భమున ప్రభుత్వము జారీచేసిన వుత్తర్వును నిమ్మర్థిగా అమలు జరపాలని పరిపాలనా సంస్కరణసంఘం ప్రభుత్వానికి సూచించి వున్నారు. ఈ వుత్తర్వు 1958 లో జారీ అయింది.

పరిపాలనా సంస్కరణల సంఘం వారి నివేదికలోని ఈ సిఫార్సు అమలు తెలంగాణాలోనిమరూ తెలిసివేయబడ్డంతో విమర్శకు గురి అయింది.

శ్రీ అలా ముద్దీన్ అధ్యక్షతనమ జరిగిన సమావేశములో ఈ వుత్తర్వును దల్చిం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి సమర్పించాలని నిశ్చయించారు. ఉర్దూను ప్రాంతీయ భాషగా గుర్తించబడినందున బందలాది ఉర్దూ ఉద్యోగులను తొలగించటము అన్యాయమని అన్నారు.

ది భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు :

నెం. 22/77 డాక్టరు పట్టాభి రోడ్డు, మచిలీపట్టణం.

నోటీసు

ది 15-6-1962 నకు సమావేశపరుచబడిన బ్యాంకు వాటాదార్ల సర్వసభ్య వార్షిక సమావేశ సందర్భములో వాటాదార్లకు పంపిన ది 29-3-1962 గల నోటీసులో పుదిపరించిన ప్రకారముగా బ్యాంకుయొక్క షేరు ట్రాన్స్ఫరు పుస్తకములున్నూ, వాటాదార్ల రిజిష్టర్లున్నూ ది 1-6-1962 నుంచి ది 15-6-62 వరకు (రెండు రోజులు సహా) మూసి యుంచబడును. ఆ వ్యవధిలో షేరు ట్రాన్స్ఫర్లు రిజిష్టరు చేయబడవు.

(డైరెక్టర్ల అనుమతిని)

వి. వి. రమణయ్య, సెక్రటరీ.

సెంట్రల్ ఆఫీసు

నెం. 20, గోవిందప్పనాయకన్ వీధి, మదరాసు-1. 19-5-1962.

ఎగ్జామినర్ల బోర్డు, బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఫైర్లైన్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

1956 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ బాయిలర్ అటెండెంట్ల నిబంధనలక్రింద ప్రథమ, ద్వితీయ తరగతుల యోగ్యతా సర్టిఫికెట్ల పరీక్షలు

1956 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ బాయిలర్ అటెండెంట్ల నిబంధనలక్రింద ప్రథమ, ద్వితీయ తరగతుల యోగ్యతా సర్టిఫికెట్లు నివ్వడానికి సంబంధించిన పరీక్షలు విశాఖపట్నం జిల్లాలోని విజయనగరంలో 20-9-1962 నుంచి ప్రారంభిమవుతాయి. దరఖాస్తులను "బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్, ఖైరతాబాద్, హైదరాబాదు-4 నుంచి స్వయంగా గాని, ఎనిమిది న.పైల తపాల బిళ్ళలంటించి స్వంత చిరునామాగలిగిన కవరును పంపగాని పొందవచ్చును. పూరిచేసిన దరఖాస్తులు ఎగ్జామినర్ల బోర్డు ఛైర్మన్ కార్యాలయానికి 20-8-62 తేదీలోగా చేరాలి. కవర్లను "కార్యదర్శి, ఎగ్జామినర్ల బోర్డు, కేరాఫ్ బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్, ఖైరతాబాద్, హైదరాబాద్-4" చిరునామాకు పంపాలి.

టి. కె. సీతారామయ్య, ఛైర్మన్, ఎగ్జామినర్ల బోర్డు, బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ఎలాగుగోడ్డు, [illegible] తోటయు, ఎలక్ట్రిక్ కెట్లు, పంకాలు, ఫ్లష్ అవుటు, అవుట్ హౌసులు, ఎలక్ట్రిక్ మోటారు & పంపుగల ఒక బావి. ఓవర్ హెడ్ టాంకు, పెక్టు పండ్ల నోవను చెట్లుగల ఎసి.1-08 సెంట్లభూమి ఖరీదు రు.1లక్షు లేక అంతకు దగ్గర సొమ్మునకు అమ్మకమునకున్నది. వివరములకు : పి. సుందరరావు, అడ్వకేటు, విజయవాడ-2.

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్ లెస్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, పిన్నలర్సుగను, ఆసిసెంటు స్టేషనుమాస్టర్లుగను, 2 నెలలలో ట్రయినింగ్ యివ్వబడును. మంచి ఉద్యోగ అవకాశములు గలవు. Prospectus & Application form కు 50 N. P. పంపవలెను.

A. T. & W. T. COLLEGE, Pothurivarikota, Guntur.

గవర్నమెంటు అనాథ స్త్రీల ప్రత్యేక ట్రయినింగు పాఠశాలలు, పులివెందల, కడప జిల్లా, మరియు గుత్తి, (అనంతపురం జిల్లా)

పై పాఠశాలలలో చేరుటకు 18-35 సంవత్సరములలోపల వయస్సుగల స్త్రీలు అర్జీలు 1962 మే 31 వ తారీఖులోగా నెల్లూరు బాలికా పాఠశాలల ఇన్‌స్పెక్టరెస్ గారికి చేరునట్లు పంపవలయును. (Inspectress of Girls' Schools, Nellore Circle, Nellore)

యోగ్యతలు : 5 వ తరగతి ప్యాస్ లేక 6, 7, 8 తరగతులవరకు చదివి తప్పియుండుట.

స్టయిఫండు : నెలకు రు. 30/- హాస్టలు వసతు లుండును. అందరు హాస్టలులో చేరవలయును.

అడ్మిషన్‌లు జూన్‌నెలలో జరుగును. క్రింది అంశములు అర్జీలలో తెలుపవలయును.

గవర్నమెంటు అనాథ స్త్రీల ట్రయినింగు పాఠశాలలలో చేరుటకు అప్లికేషన్ (గుత్తి లేక పులివెందల) 1. పూరి పేరు 2. యోగ్యతలు 3. పుట్టుక తేదీ 4. కులము 5. ట్రయినింగులో చేరుటకు కారణము (అనగా విధవరాలా, తల్లిగాని లేక తండ్రిగాని లేనందున, భర్త వదలిపెట్టినందున, పేదరికము వలన) 6. అనాథులు లేక పేదలని ఋజువు (తహసిల్ దారు యిచ్చిన సర్టిఫికేటు).

బాలికా పాఠశాల ఇన్‌స్పెక్టరెస్, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

ధండకారణ్య-బలెంగిర్-కిరిబురు-రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నెం. కెబి/24/62 తేదీ 16-5-62.

కొత్త వలస-పైలడిల్లా కొత్త రైల్వే లైను నిర్మాణములో క్రింద వివరించిన పనులలో "ఎర్ పద్ధతి, బిడ్డీలు, స్టాఫ్ క్వార్టర్లు, పర్వీసు భవనములు మరియు వివిధమైన పనులకు" అనుభవముగల కాంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అమ్మకం తేదీ, కాలము, టెండర్లు తీసుకొను తేదీ, కాలము, టెండర్లు తెరుచు తేదీ, కాలము ప్రతి గ్రూపు ఎదురుగా యివ్వబడినవి. ప్రతి పనికు డిపాజిట్టు చేయవలసిన ఎర్నెస్టు మని రు. 20,000/-

గ్రూపు నెం.	పనుల వివరములు	టెండరు ఫారముల అమ్మకం తేదీ, కాలము	టెండర్లు అందుకొనే తేదీ & కాలము	టెండర్లు తెరుచు తేదీ, కాలము
1	2	3	4	5
IX.	మై॥ 102.713 & 115.086 లమధ్య (బోర్రా & శివలింగపురం మధ్య)			
(a)	పెక్జన్ 102/103 మై॥ 102/713 నుంచి 103.394	30-6-62 17.00 గం॥	2-7-62 15.00 గం॥	2-7-62 15.30 గం॥
(b)	పెక్జన్ 104/105 మై॥ 104.15 నుంచి 104.711			
(c)	పెక్జన్ 105/106 మై॥ 104.711 నుంచి 105.250			
(d)	పెక్జన్ 112/113 మై॥ 112.150 నుంచి 112.539			
(e)	పెక్జన్ 114/115 మై॥ 114.498 నుంచి 115.086			
X.	మై॥ 44.68 నుంచి 58.00 వరకు (మచ్‌ఖండ్ రోడ్ నుంచి పడ్వావరకు)			
(a)	పెక్జన్ 44/47 మై॥ 44.68 నుంచి 47.00	2-7-62 17.00 గం॥	3-7-62 15.00 గం॥	3-7-62 15.00 గం॥
(b)	పెక్జన్ 47/51 మై॥ 47.00 నుంచి 51.00			
(c)	పెక్జన్ 51/58 మై॥ 51.00 నుంచి 58.00			
XI.	మై॥ 68.00 నుండి 77.83 వరకు (దర్జీ పుట్ నుంచి అగకు వరకు)			
(a)	పెక్జన్ 68/69 మై॥ 68.00 నుంచి 69.00	2-7-62 17.00 గం॥	3-7-62 15.00 గం॥	3-7-62 15.30 గం॥
(b)	పెక్జన్ 69/70 మై॥ 69.00 నుంచి 69.94			
(c)	పెక్జన్ 70/71 మై॥ 69.94 నుంచి 71.00			
(d)	పెక్జన్ 71/72 మై॥ 71.00 నుంచి 72.00			
(e)	పెక్జన్ 72/75 మై॥ 72.00 నుంచి 74.92			
(f)	పెక్జన్ 75/78 మై॥ 74.92 నుంచి 77.83			

పైకనుపరచిన పనులకు టెండరు ఫారములు, కాంట్రాక్టు కండిషనులు దిగువ సంతకము చేసినవారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు దినములలో ఒక్కొక్క గ్రూపునకు రెండురుగా 3 వ కాలంలో తెలిపిన తేదీలవరకు, 1 వ కాలంలోని 'IX' నుండి 'XI' గ్రూపులకు వరుసగా రు. 50, 30, 60, టెండరు డాక్యుమెంట్ల ఖరీదుక్రింద నగదుగా చెల్లించి పొందవచ్చును. యీ మొత్తం వాపసు యివ్వబడదు.

టెండరు డాక్యుమెంట్లు వగైరా ఖరీదు చీఫ్ క్యాషియర్, డి.బి.కె. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు-ఆర్.ఎస్. వారికి స్వయముగాగాని లేక మనియార్డరుద్వారాగాని చెల్లించి, పొందిన రశీదును యీ ఆఫీసులో హాజరుపరచి, టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చును.

ఛీఫ్ ఇంజనీరు,

డి. బి. కె. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు ఆర్.ఎస్.

క్రీడారంగం

కె. రాధాకృష్ణమూర్తిపై కుటుంబరావు గెల్పు

మద్రాసులో చతురంగపోటీలు

మద్రాసు, మే 20 :

నేటి సాయంకాల మిక్కడ మినర్వాట్యుటోరియల్ కాలేజిలో కస్తూరి కప్‌కై చతురంగ పోటీలు ప్రారంభంకాగా నిరుటి ఛాంపియన్, హైదరాబాద్‌వాసి అయిన శ్రీ కె. రాధాకృష్ణమూర్తిని ఆంధ్ర మాజీ ఛాంపియన్ శ్రీ జి. కుటుంబరావు ఓడించారు.

కేంద్ర ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ఈ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

స్విస్ పద్ధతిలో 12 రౌండులలో ప్రీమియర్ టోర్నమెంటు జరుగుతుంది. 10 రౌండ్‌ల రిజర్వు టోర్నమెంటుకూడా జరుగుతున్నది.

మొదటి టోర్నమెంటులో నేడు మరొక విశేషం సంభవించినది.

జాతీయ ఛాంపియన్ శ్రీ సూర్యవలీ అరన్‌ను హైదరాబాద్ ఆటగాడు వేణుగోపాల్ గట్టి పోటీయిచ్చారు. ఆంధ్రా రక్షణ వ్యూహానికి అంతర్జాతీయాభ్యాసి గడించిన అరన్ తట్టుకోలేకపోయారు. 41 ఎత్తుల పిమ్మట పోటీ వాయిదా పడింది.

దక్షిణ మండలంకు అంతిమ విజయం

ఆసియా హాకీ పోటీలకు భారతజట్టు ఎన్నిక

మద్రాసు, మే 20: నేడిక్కడ అంతరమండలం హాకీపోటీలలో దక్షిణ మండలం మొదటి అరుపాయింట్లు సంపాదించింది ఛాంపియన్‌షిప్ చేజట్టింది.

నేడు జరిగిన చివరి రెండు మ్యాచీలలో దక్షిణమండలం పశ్చిమ మండలాన్ని 2-1 గోలులతో ఓడించగా, హాకీ అధ్యక్షుని జట్టు తూర్పుమండలం టీముపై 2-0 గోలులతో విజయ మొందింది.

ఐదు పాయింట్లతో హాకీ అధ్యక్షుని జట్టు ద్వితీయ స్థానము, నాలుగేసి పాయింట్లతో తూర్పు, ఉత్తర మండలాల జట్టు తృతీయ స్థానము వహించినవి.

దక్షిణ మండలం టీములో రక్షణ శ్రేణిలో హైదరాబాద్ ఆటగాడు శ్రీ పల్వినాథన్ ప్రతిభావంతంగా ఆడినారు.

ఆగస్టులో జకార్తాలో జరిగే ఆసియా పోటీలకు భారత హాకీజట్టుకు తాత్కాలికంగా క్రింది 17 మందిని ఎన్నుకొన్నారు:

[శ్రీ గురుదేవ్ సింగ్ ఈ జట్టుకెప్టెన్]

గోల్ : లక్ష్మణ్, కిష్టి.

బ్యాక్స్ : పృథ్వీపాల్ సింగ్, జె. ఎల్. శర్మ, ప్యారాసింగ్.

హాఫ్‌బ్యాక్స్ : జోస్‌ముఖ్, ఆంటోచరణ్ జిత్‌సింగ్, నిమల్, గుర్మిత్‌సింగ్.

ఫార్వర్డ్‌లు : మదన్‌మోహన్‌సింగ్, గురుదేవ్ సింగ్, దర్శన్ సింగ్, బందు పాటిల్, మనీక్, టాపూ, ఎర్మాన్.

బరోడాలో పిరికి శిక్షణ కేంద్రం నిర్వహించబడుతుంది.

ధరమ్‌సింగ్, కదిరేశన్, తోగిందరి సింగ్, పీటర్ ఫ్రాండ్ పైలుగా బరోడా శిక్షణకేంద్రానికి హాజరౌతారు.

కృష్ణన్‌పై లేపర్ విజయం

లుగానో (స్విట్జర్లాండు). మే 20: నేడిక్కడ స్విట్జర్లాండు లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పైనలులో లింబుల్డన్ ఛాంపియన్ శ్రీ ఆర్. లేపర్ (ఆస్ట్రేలియా) భారతి పోటీ ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణన్‌ను 6-4, 6-2 గేములలో ఓడించారు.

"ఆబ్బో, ఆయ నెక్కడ, నాకక్కడా అందలేదు" అని పోటీ అనంతరం కృష్ణన్ అన్నారు.

సెమిఫైనల్సులో శ్రీ కృష్ణన్ శ్రీ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) 8-6, 7-5 గేములతో గెలుపొందగా, శ్రీ లేపర్ శ్రీ కాంటావాను (స్పెయిన్) 6-4, 6-4 గేములతో ఓడించారు.

మైసూర్‌పై జర్మనుజట్టు ఘనవిజయం

బెంగుళూరు, మే 20 : నేడిక్కడ కంఠీరవ స్టేడియమ్‌లో జరిగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచీలో పశ్చిమ జర్మనీ జట్టు బి. ఎఫ్. బి (స్టట్‌గార్ట్) మైసూర్ రాష్ట్రజట్టీమును 8-1 గోలులతో ఓడించివేసింది.

15,000 మందిఈ పోటీని తిలకించారు.

ఆంధ్రా యూనివర్సిటీ : బి. ఎస్‌సి (డిగ్రీ) ఫలితాలు

వాల్తేరు, మే 22 : గత ఏప్రిల్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన సెకండ్ బి. ఎస్‌సి. (ఆగ్రికల్చర్) పరీక్షలో క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు :

148 149 150 53 54 55 56 57 58 59 160 61 62 63 64 65 66 67 68 69 71 72 73 74 76 77 79 180 81 83 84 85 86 87 88 89 191 93 95 96 97 97 ఎ 98 99 201 3 4 6 7 8 9 211 12 13 15 16 17 19 220 22 24 26 27 28 29 232 34 35 36 37 240 43 48 250 51 53 55 56 57 58 59 260 62 63 65 67 68 273 74 77 78 79 280 81 82 83 84 85 86 87 మరియు 88.

అగ్రానమిలో ఉత్తీర్ణులు : 151 52 175 78 182 190 92 200 2 5 14 21 25 30 31 33 39 41 44 45 46 47 49 52 61 71 72 75 మరియు 76.

అగ్రికల్చరల్ బోటనీలో ఉత్తీర్ణులు: 151 52 170 75 78 182 192 94 200 2 5 10 14 21 23 25 31 33 39 41 44 45 46 47 49 52 54 64 69 70 71 72 75 మరియు 76.

అగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 151 52 75 78 82 90 92 200 2 5 10 21 23 52 30 31 33 39 41 44 45 47 49 52 54 64 69 70 71 72 75 76 మరియు 89.

అగ్రికల్చరల్ ఎంటమాలజీ : 151 52 170 75 78 182 190 92 94 200 202 05 10 14 21 23 25 31 33 41 44 45 46 46 49 52 54 61 64 69 70 72 75 76.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (మెకానికల్) :214 23 33 39 46 54 64 70 71 మరియు 89.

హార్టీకల్చర్ : 151 52 170 75 78 82 92 94 200 202 5 10 14 21 23 25 8 31 39 41 44 45 46 47 49 52 54 61 64 70 71 72 75 76 మరియు 290.



మద్రాసు జర్నలిస్టుల యూనియన్ వార్షికసభలో ప్రసంగిస్తున్న కేంద్ర ప్రణాళికలశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్.

పత్రికా రచయితల వేతనాలు

మరొక సంఘం ఏర్పాటుకు యోచన

మద్రాసు, మే 20 : "పత్రికా రచయితలకు ఈ సంవత్సరము వేతన నిర్ణయమండలిని ఏర్పాటు చేయాలని మీ కార్యవర్గము చండీఘర్‌లో చేసిన తీర్మానాలు చూచాను. వేతన నిర్ణయ సంఘం పిఛార్సులను ఆమోదిస్తూ ప్రభుత్వ పుత్రికలో ఉదహరించిన మూడు సంవత్సరాల వ్యవధి ఈ నెల ఖరుతో పూర్తి అవుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వము తీవ్రముగా ఆలోచిస్తోంది' అని కేంద్ర ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ చెప్పారు.

నిన్న సాయంత్రం మద్రాస్ పత్రికారచయితల సమావేశమును ప్రారంభిస్తూ శ్రీ పట్టాభిరామన్ ఇంకా యిలా చెప్పారు : "మన రాజ్యాంగము ప్రతి పౌరునికీ వాక్‌స్వాతంత్ర్యము, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రసాదించింది. రాజకీయస్వాతంత్ర్యము వచ్చిన తరువాతి మనపై భారము ఎక్కువ అయింది. ఆర్థిక సామాజిక కార్యక్రమంలో పత్రికారచయితలకు నిర్మాణ కార్యక్రమంచేసే అవకాశము చాలా వుంది. పత్రికలు పత్రికారచయితల శ్రేయస్సునుగూర్చి ప్రభుత్వం ఆలోచిస్తూనే వుంది. ప్రెస్ కమిషన్ నివేదిక ప్రాతిపదికగా పత్రికలు, పత్రికా రచయితల సేవా నిబంధనలు అమలు జరుగుతున్నాయి. అప్పటినుండి పాత్రికులు ఎక్కువ ఆయ్యారు. పత్రికల ప్రచారముకూడా ద్విగుణమైంది. వేతన నిర్ణయసంఘం ఏర్పాటుచేసే విషయం ఆలోచనలో వుంది. గ్రాట్యుయిటీ పెన్షన్ పథకం విషయములో ఇటీవల కైప్రతి సమావేశము జరిగింది. ఈ సమస్యకు సర్వజనామోదకరమైన పరిష్కారము లభించగలదని ఆశిస్తున్నాను."

నూతన కార్యవర్గ సభ్యులు

మద్రాస్, మే 21 : ఈ క్రిందివారు 1962-63 సంవత్సరానికి మద్రాస్ పత్రికా రచయితలసంఘం కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు : శ్రీ యం. ఎస్. శర్మ, ఉపాధ్యక్షులు : శ్రీ ఎస్. రామనాథం, శ్రీ అబ్దుల్ ఆజీజ్, ప్రధాన కార్యదర్శి : శ్రీ యల్. మీనాక్షి సుందరం; సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎస్. జగన్నాథము; కోశాధికారి : శ్రీ కె. శ్రీనివాసన్ సభ్యులు: శ్రీయుతులు ఎస్. యన్. వెంకటస్వామి, బి. సుబ్బారావు, యన్. కృష్ణమూర్తి, యల్. వెంకటాచలం, పి. బి. నరసింహారావు, కె. ఆర్. రంగాచారి, పి. వి. రాధాకృష్ణన్.

పాలవర్తకులకు జైలు శిక్షలు విధించరాదు

కాకినాడ పాలు, పెరుగు వర్తకసంఘం విజ్ఞప్తి

కాకినాడ, మే 16 : పాలవర్తకులపై జైలుశిక్షలు రద్దుచేయాలని, కల్తీ నేర నిరోధకచట్టమును వెంటనే సవరించాలని, ప్రభుత్వం తలపెట్టిన పాల సప్లయి పథకములవల్ల తమ వృత్తికి భంగముకలగరాదని, వృత్తిపన్నులు పాల వర్తకుల సంఘాలద్వారానే అమలు జరపాలని నినాదాలుచేస్తూ 800 మంది పాలవర్తకులు పాలబిందెలు, తమ బోర్డులు వ్రాయబడిన అట్టలతో సైకిళ్ళమీద పట్టణవీధులగుండా పూరేగింపుగా వెళ్ళారు.

తరువాత శ్రీ మూని వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభను ప్రారంభిస్తూ, పాలవర్తకుల ప్రదేశ సంఘాధ్యక్షుడు శ్రీ అట్టూరి నాగయ్య యిలా చెప్పారు:

"పాలకు సంబంధించినంత తనకుకు అహారకల్తీ నిరోధకచట్టము లోపభూయిష్టముగా అమలు జరుపబడుచున్నది. 1918 ప్రాంతాల్లో బిడేకి పాలచరిత్ర నాధారంగా బ్రిటిషుప్రభుత్వము నిర్మించిన పాల 'స్టాండర్డు'గాక, ప్రభుత్వముచారు 'పరిశోధన' జరిపించి పాలకు కాణ్యతా ప్రమాణాన్ని నిర్ణయించాలి. పాల కాణ్యతా ప్రమాణాన్ని ఎవరికీ ఏ క్వాలటీపాలను పరఫరాచేసే, ఆ క్వాలటీని బహిరంగంగా ప్రజలకు తెలిసేలాగున లేబిల్ వేసి అమ్మే అవకాశాన్ని కల్పించాలి. ఇలాచేస్తే పాలవర్తకులు విపరీత బాధ్యతలు, జైలుశిక్షలకు గురికాకుండా రక్షింపబడగలరు."

తరువాత శ్రీయుతులు పాక వెంకట్రావు, మూని వెంకట్రామయ్య, డా॥ హుస్సేను గార్లు మాట్లాడుతూ, పాలను మున్సిపల్ పరిధిదాటుల్లోనే పరిశీలించి, కల్తీ పాలను నిరోధించాలని, అలాటి పాథనములు లేనప్పుడు పాలవారమీద కేసులు బనాయించడం మానివేయాలని అన్నారు.

లఘుపరిశ్రమల యజమానులసంఘం

శ్రీ భోజ్ రెడ్డి అధ్యక్షతను ఏర్పాటు

హైదరాబాద్, మే 21 : లఘుపరిశ్రమల నిర్వాహకులు శ్రీ భోజ్జం నరసింహులు అధ్యక్షతను సమావేశమై 'జాతీయలఘుపరిశ్రమల యజమానుల సంఘము'ను ఏర్పాటుచేశారు.

ఈ క్రిందివారు కార్యనిర్వాహులుగా ఎన్నికైనారు : శ్రీ భోజ్ రెడ్డి అధ్యక్షుడు; శ్రీ సయ్యద్ అబ్బాస్ అలీ : ఉపాధ్యక్షుడు; శ్రీ ఎ. ఆర్. వీరస్వామి ప్రధాన కార్యదర్శి, శ్రీ టి. నరసింహులు కోశాధికారి, శ్రీ యన్. రామలింగం సంయుక్త కార్యదర్శి, పదిమంది సభ్యులతో పాలకసంఘాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ డి. విశ్వనాథరెడ్డి

హైదరాబాద్, మే 20: వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి సోదరాండ్సు, పశ్చిమజర్మనీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియాదేశాలలో అధ్యయన పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

మార్కెటు వరలు

హైదరాబాద్

హైదరాబాద్, మే 21 : శ్రీ [illegible] మీయగున్న, ఉప్పరిగంటి హైదరాబాద్

1. ఎన్నబియ్యం	62/74
2. దొడ్డు బియ్యం	49.50/51
3. అక్కులుబియ్యం	57.50/61
4. నంబర్ 196 బియ్యం	52.50/54.50
5. గొట్టి బియ్యం	46.00
6. నెం. 24 బియ్యం	66.00
7. ఎస్. కె. కె. బియ్యం	63/65
8. కనుము బియ్యం	59/60
9. కె. 12 బియ్యం	
10. దీపి భోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	44/46
12. దప్పి జొన్నలు	37.00/39
13. పచ్చ జొన్నలు	37.50/38
14. సజ్జలు	158/162
15. కందులు	50/54.00
16. ఎర్ర కందులు	45/49.25
17. పెసలు	48/54
18. మినుములు	72/79
19. లంకలు	
20. తవగలు	45/46
21. తులవలు	27.50/28
22. బిల్లము	44/52
23. నిలి	130/195
24. చింతపండు	64/88
25. ఉల్లిగడ్డ	8/12.50
26. గోధుమలు	55/66
27. ఎర్రగోధుమలు	
28. మక్క గోధుమలు	55/58
29. కుసుమలు	49/54
30 నువ్వులు	125/134
31. ఇలాతి వలుకు: చిన్నవి	70/82
32. ఇలాతి వన్ను: పెద్దది	102/103
33. ఆముదాలు	60.25/63
34. పత్తి గింజలు	33.50/39.00
35. మామిడి	18.75
36. పెద్ద కందివన్నులు	68/71
37. చిన్న కందివన్నులు	65/68
38. పెసరవన్నులు	100/105
39. తవగ వన్నులు	68/72
40. పీస తవగ వన్నులు	52/56
41. మినవన్నులు	62/63
42. లంకి వన్నులు	44/48.00
43. ధనియాలు	55/62
44. ఇలాతికాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, మే 21: వుమ్రావు రామవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాద్. ఫోన్ నంబరు 4890

1. బంగారం	126.50
2. ఆభరణ నీలుల	126.75
3. నవరత్నం	100.00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	227.00
5. వెండి (10 గ్రాముల ధర)	2.31

బొంబాయి మార్కెటు

బొంబాయి, మే 21 :

వెండి రేటు	రు. 222.50
బంగారం రేటు	రు. 125.80
సిల్వర్	రు. 97.75

మద్రాసు

మద్రాసు, మే 21 :

నవరత్నం (8 గ్రాములు)	రు. 99.00
మైసూరు బంగారం 10 గ్రాములు)	రు. 127.90
మూసి బంగారం (10 గ్రాములు	రు. 125.65
వెండి దిమ్మెలు రేటు (1 కిలో గ్రాం	రు. 226.00
వెండి విళ్ళర ధర (10 గ్రాములు)	రు. 2.30
వేరుశెనగ నూనె (100 కిలోగ్రాం)	
మద్రాసు గిడంగివద్ద విళ్ళంగా టన్నెల్లర్ 3 యస్. యం. ఏ. రేటు	రు. 177.00
100 కిలోగ్రాం: ఆయిలూరు	రు. 151.00
80 కిలోగ్రాం:	
వేరుశెనగకాయలు (మేలురకంవంట	
సుపీరియర్	70/71
పెళివిపంట	65/66
(16.6 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 44—50
ఆలోన్	రు. 43—50
రాజా	రు. 43—50
దక్కార	
100 కి. గ్రాముల బస్తా	రు.
పారి	114-81 టు 115-25

రాష్ట్రశ్రేయస్సుదృష్ట్యా కేరళలో మిశ్రమమంత్రివర్గం కొనసాగాలి

ముఖ్యమంత్రి తానుపిళ్లై స్పష్టీకరణ

కన్నూర్, మే 20: కేరళ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెస్ పి. ఎస్. పి. మిశ్రమ మంత్రివర్గం కొనసాగితీరాలనీ, ఇది ఉభయపక్షాలకూ కొంత బాధాకరంగాఉన్నా తప్పని పరిస్థితనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై ప్రత్యేక సమావేశ ప్రతినిధుల సభలో అన్నారు.

'మిశ్రమ మంత్రివర్గంనుండి పి. ఎస్. పి. నిష్క్రమించటం అంటే కమ్యూనిస్టులను ఆహ్వానించటం అన్న మాటే. పోనీ కమ్యూనిస్టులు బలహీనపడ్డారా? అంటే అదీలేదు. అందువల్ల మిశ్రమ మంత్రివర్గం కొనసాగితీరాల్సిన అగత్యం ఏర్పడింది' అని ఆయన అన్నారు.

కేరళ రాజకీయాలు కుళతిత్వపు పుట్ట అనీ, దాని కతీతంగా నిలచిన వారు అనేక ఇబ్బందుల నెదుర్కొనవలసి వస్తున్నదనీ శ్రీ తానుపిళ్లై అన్నారు.

ముస్లింలీగ్ కుటపక్షమనీ అయితే ప్రత్యేక పరిస్థితులలో దానితో పొత్తు కలుపుకోవాల్సి వచ్చిందనీ, అది తాత్కాలికపు సర్దుబాటు అనీ ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెస్‌కు పి. ఎస్. పి. కి సమాన లక్ష్యాలసేకం ఉన్నాయనీ అందు సోషలిజం ప్రజాస్వామ్యాలు ముఖ్యమనీ, కమ్యూనిస్టుల నియంతృత్వాన్ని వ్యతిరేకించే జనరెండు పక్షాలూ పొత్తు కలిశాయనీ ఆయన అన్నారు.

తాము కాంగ్రెస్‌లో చేరబోతున్నామని వ్యాపించిన వదంతులను ఆయన నిశితంగా ఖండించారు.

రాజధానిలో బుద్ధజయంతి

హైదరాబాద్, మే 21: జాతీయ సమైక్యత సైనిక పునరుద్ధరణ మహాసభవారు తిక్కోడ్డులోని ఆంధ్రసారస్వత పరిషత్ ఆవరణలో మే 22 వ తేదీ సా॥ 6 గంటలకు బుద్ధజయంతిని జరుపుతారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. శ్రీ డి. డి. ఇటాలియా అధ్యక్షతన వహిస్తారు. మంత్రులు డాక్టర్ లక్ష్మీపరమయ్య, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి ఉపన్యసిస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

బుధవారం మే 23

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్ వేణువు 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ్ కాఫీ

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1 30 ప్రభాకాలే ఖయాల్ గుల్జార్ 2-00 హైదరాబాద్ బి బలె 2-10 ఉ, వా. 2-20 బి బలె 2-40 వాతావరణ సూచన,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 కన్నడ శ్రోతలకు 7-15 అదాన్ ప్రదాన్ సాహిత్య లాల్ కిలాన్ కా దర్బార్ హై 7-30 తెలుగు శ్రోతల పాటలు 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-40 రబిశంకర్ సితార్ 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సుగమ్ సంగీత్ 10-00 ప్రభాకాలే ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బలె (49 02 మీటర్లు)

8-00 ఎ బలె

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ బలె 2-00 ఎస్. ఎస్. శ్రీనివాసన్ వేణువు 2-30 వాతావరణ సూచన.

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలె 9-15 శ్రీ కృష్ణ కంఠార్థ దరువులు 9-30 ఎ బలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

6-30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైద

హాంకాంగ్‌కు వలస వస్తున్నట్టైనా ప్రజలు

4 వేలమంది తిరిగి పంపివేత

హాంగ్ కాంగ్, మే 21: దక్షిణ చైనానుంచి హాంగ్ కాంగ్‌లోకి చొరబడివస్తున్న శరణార్థులను సుమారు 4000 మందికిపైగా నిన్న బ్రిటిషు సేనలు చైనాకు తిరిగి పంపేశాయి. వారిని చైనా తిరిగి తీసుకోడానికి నిరాకరించిందని వార్తలు వచ్చాయిగాని, స్థానిక చైనా అధికారవర్గ వార్తలు దీనిని ఖండించాయి.

ఈ శరణార్థుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటం హాంగ్‌కాంగ్‌కు సమస్యయే. వారికి పరిపాలనపరమైన అప్పగించడం పాక్షికమవ లేదు.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని విపరీతంగా వస్తున్న శరణార్థులను ఆపు చేయాలనే పుద్దేశంతో వారికి అటంకంగా సేవలతోబాటు తొలి విడత వచ్చిన శరణార్థులనుకూడా ఆ పరిసరాలకు తిరిగి పంపివేశారని తెలుస్తోంది. కొన్నాళ్లలో ఆహార పదార్థాల కొరతకు విపరీతమైన లూ శరణార్థుల రాకే కారణ మవుతుంటున్నదుగనే ఇలా వారిని హాంగ్ కాంగ్‌లోనికి రానివ్వని, తిరిగి తీసుకోడము నేడి ఎందుకు చేస్తున్నదో పాశ్చాత్య రాజకీయ పరిశీలకులు వూహించలేకుండా వున్నారు.

ఇది యిలా వుండగా అమెరికా లూ శరణార్థులకు అంతర్జాతీయ పథకంగా ఏదేనా సాయం అవసరమైతే చేయ జానికి యిష్టపడుతున్నదని వాషింగ్టన్ వార్తలు తెలుపుతున్నాయి.

పెకింగు ప్రభుత్వం యేదేశానికన్న పంపేవి, వానిని గురించి అమెరికా అలా చిమ్మంటని అక్కడి అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నారు.

ఈ సమస్యను శ్రీ కెనెడీ, శ్రీ డీన్ రస్క్ వీరిరువురూ నిశితంగా పరిశీలిస్తున్నారని వాషింగ్టన్‌పోస్టు పత్రిక విన్న రాసింది. బలే దీన్నిబట్టి అమెరికా లూనిరుయంలో స్వయంగా ఏదో కార్యక్రమం చేస్తున్నదని అనుకోరాదని వాషింగ్టన్‌లోని అధికారులు అన్నారు.

ఫ్రాన్సుకు ఆధునిక అణ్వాయుధశక్తి

ఉద్ఘాటించిన డీగోల్ వెల్లడి

పారిస్, మే 15: ఆధునిక అణ్వాయుధశక్తిని పుష్టిగంతులోటం ఫ్రాన్సు విదేశాంగ విధానంలోని ముఖ్యాంశాలలో ఒకటని ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డీగోల్ నేడు ఒక పత్రికా సమావేశంలో వెల్లడించారు.

అణుశక్తులుల అధిక్యతకల ఈ ప్రపంచంలో ఏ జాతికైనా కొద్ది గంటలలో సర్వనాశనం చేయగల రెండురాజ్యాలు ఉన్న, ఈ సమయంలో ఫ్రాన్సు విదేశాంగవిధానం ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడిఉందని అధ్యక్షుడు డీగోల్ వివరించారు.

1. ఇంతవరకూ ఫ్రాన్సుపై ఆధారపడిఉన్న సముద్రాంతర ప్రాంతాలతో సంబంధాలు వదులుకొని, ఆబంధాలను వ్యాపార పరంగానూ, నిరంతర సహకార పూరితంగా యూ పొందించుకోవటం.

2. ఐరోపాను రాజకీయ, ఆర్థిక, రక్షణరంగాలలో పటిష్టంగా నిర్మించటానికి దోహదం చేసుకోవటం, ఆ విధంగా ఫ్రాన్సు సౌభాగ్యాన్ని పెంపొందించటం; కమ్యూనిస్టు కూటమితోడి సంబంధాలలో బలాబలాన పరిణామానికి పట్టు చేయటం.

3. అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించటం కోసమూ, ఏది ఏమైనా తన భవిష్యత్తును నిర్ణయించుకోవటంలో ఫ్రాన్సు స్వయంగా తనబాధ్యత నిర్వహించటంకోసం, ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ ప్రగతితోబాటు ఒక ఆధునిక అణ్వస్త్రశక్తిని పుష్టిగంతులోటటం.

అణ్వస్త్ర పరీక్షలకు రష్యా సన్నాహాలు

ఆస్లో, మే 19: బార్వ్ ఉత్తర తీరానికి కొంత దూరంలో ఉన్న దాజాపు 80 క్రోశం, బ్రిటిష్ బార్వ్ జయన్ పడవలను పోలియట్ మోటారు టార్పెడోబోటు చుట్టుముట్టి వెళ్లాలనిపించేదిగా కోరాయి పెర్డిన్ గాంగ్ అనే జాతీయ పత్రిక పేర్కొన్నట్లు వెల్లడించింది.

ఈ సంఘటన జాత్య ఉత్తరతీరానికి 25 మైళ్ళదూరంలో అంతర్జాతీయజలాలలో కొన్ని గంటలక్రిం జరిగినట్లు అప్రతిక వెల్లడించింది.

ఈ సంఘటనను బట్టి ఆర్కిటిక్ సముద్రంలోని సోవియాజ్ పీలల్ల ప్రాంతంలో రష్యన్ కావిన్యాపాలకు గానీ, అణ్వస్త్రపరీక్షలకుగానీ సన్నాహాలు చేస్తుండి ఉండవచ్చని భావిస్తున్నారు.

ఈ సంఘటనను గురించి అధికారిక సమాచారమేదీ తమకు అందలేదని నార్వే పోలీసులు వెల్లడించారు.

ప్రొద్దుటూరు శ్రీరాయల నాటక కళాపరిషత్తు వారిచే నిర్వహింపబడిన నాటక, నాటికల పోటీలలో ఉత్తమ పదర్శన (నాటకం) ప్రథమ బహుమతి పందుకున్న కర్నూలు సాహిత్య ఆర్టు థియేటర్స్ వారి 'నీలిమేడలు' నాటకంలో పాల్గొన పటిపటర్గం. కూర్చున్నవారు: ఎడమనుంచి శ్రీయుతులు సుబ్బారావు, శ్రీరామమూర్తి, వెంకటపతి, అమరప్రసాదీ, శ్రీమతి ప్రమీల. నిలుచున్నవారు: శ్రీయుతులు గోపాలం, రామాంజనేయులు, సోమసుందరరావు, లాజరస్, రంగన్న, లక్ష్మణమూర్తి.

మద్యనిషేధంవల్లవచ్చేనష్టంలో సగం కేంద్రం భరిస్తుంది

రాష్ట్రాలకు సహాయం: ప్రణాళికా సంఘం సభ్యుని ప్రకటన

ఇండోర్, మే 20: మద్యనిషేధం అమలుచేయటంలో వివిధ రాష్ట్రాలకు ప్రస్తుతం కల ఇబ్బందులను క్రమేపీ తొలగించే పద్ధతులను మార్గాలను కనగొనే పుద్దేశంతో ప్రణాళికాసంఘం జాగ్రత్తగా పరిశీలన చేస్తున్నదని సంఘ సభ్యుడు, శ్రీ శ్రీమన్నారాయణ్ నేడిచట మధ్యప్రదేశ్ మద్యనిషేధ సమావేశానికి ప్రారంభోపన్యాసం జరుపుతూ వెల్లడి చేశారు.

మద్యనిషేధాన్ని బలవంతంగా పోలీసు పర్యవేక్షణలో ప్రవేశపెట్టటం కన్నా ప్రజలకు చైతన్యం కలిగించి వారే స్వయంగా మానుకు పేట్టు చేయటం మంచి పద్ధతి అని ప్రణాళికా సంఘం భావిస్తున్నట్టు వారు తెల్పారు.

మద్యనిషేధం అమలు చేయటంవల్ల రాష్ట్రాలకు కలిగే ఆర్థికనష్టంలో సగం కేంద్ర ప్రభుత్వం భరించగలదని వారు తెల్పారు. ఇదేగాక ప్రణాళికా సంఘం క్రమ పద్ధతిలో మద్యనిషేధ కార్యక్రమాన్ని విస్తృతం చేసుకోవడానికి ఒక్కొక్క జిల్లాలకు ఆర్థిక సహాయం చేయటానికి రు 50 లక్షలు కేటాయించిందని వారు చెప్పారు.

పారిశ్రామికోత్పత్తి పద్ధతులను ప్రయోగించి పట్ట విరుద్ధంగా మద్యం తయారు చేయబడకుండా చేయాలని వారు సూచించారు.

పథకం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. ఎ. మండలాయ్, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎం. ఎల్. గంగ్వాల్, పెక్కుమంది శాసనసభ్యులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 200 మంది ప్రతినిధులు, సంఘసేవకులు హాజరయ్యారు.

శ్రీ మండలాయ్, శ్రీ జేడ్ యానియస్ జాతీయకమిటీ శ్రీ రాంసింగ్ భాయ్ కూడా ప్రసంగించారు.

బొంబాయి విమానానికి "కాకుల" పెడద

ఇస్తాంబుల్, మే 21:— ఇక్కడినుంచి బొంబాయికి బయలుదేరిన బ్రిటిష్ యునైటెడ్ ఎయిర్ లైన్ విమానం 45 నిమిషాలసేపు ప్రయాణించిన మీదట అనేక సముద్రపు కాకులు (సీగల్స్)తో ఢీకొనగా రెండు ఇంజనులు చెడిపోయినవి. చోదకుడు మిగిలిన రెండు ఇంజన్‌లతో ఇస్తాంబుల్‌కు అతి కష్టంపై విమానాన్ని తిరిగించి క్షేమంగా దిగడం జరిగింది.

దేశ భవిష్యత్తుకు జాతీయ సమైక్యత ప్రదానం

ఉపరాష్ట్రపతి జకీర్ హుసేన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 20: "జాతిమత భాషా భేదాలను ప్రక్కనబెట్టి ప్రజలందరూ దేశసమైక్యతకు కృషి చేయాలని" ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుసేన్ నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జాతీయసమైకత సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వుత్సవసభలో మాట్లాడుతూ శ్రీ జకీర్ హుసేన్ యింకా యిలా అన్నారు. "ఏ వ్యక్తి మెంతో ఘనమైనదిగాని మన భావి పౌరులు యింకా ఘనమైనది కావాలి. మనమంతా బలహీనంగా వుంటే మనకు భవిష్యత్తు వుంటుంది."

ఈ సందర్భంలో జరిగిన వివిధ అన్నమతాలవారు పేర్లు రచయితలు కవులు పాల్గొన్నారు. కవులు పద్యాలు చదివారు.

పాల్గొనేవారి నిర్వాహకులు మరీమరీ కోరినందువల్ల శ్రీ తాపా మాట్లాడుతున్నా నుగాని యిటువంటి ఉత్సవాలలో ఉపన్యాసాలు చేయకుండా పాల్గొనడమే మంచిదని శ్రీ జకీర్ హుసేన్ అన్నారు.

సమైక్యతాయుతమైన జీవ ఉత్సవాలను ప్రశంసిస్తూ కేంద్ర సీటిపారుదల విద్యుత్ శాఖలమంత్రి శ్రీ షాహిద్ మహమ్మద్ యిబ్రహీం "జాతీయ సమైక్యతకు మతము అడ్డురాకూడదు" అన్నారు.

ఈ ఉత్సవాలను నిర్వహించిన శ్రీమతి రాజ్ ఉపాధ్యాయ యీ సంఘంవారు ఈద్ హోలీ, క్రిస్మస్‌లను జాతీయ పండుగలుగా చేస్తారని చెప్పారు. "మన ఉపరాష్ట్రపతి జాతీయ సమైక్యతకు ఒక చిహ్నమని" అన్నారు.

శ్రీ లంకేశ్ చెప్పారు.

కాశ్మీరు సమస్యద్వారా వ్యక్తులను గ్రామాలను జాతులను ఎట్లా విభజిస్తున్నదు చెయ్యవలసిన కేంద్ర విద్యామంత్రి తెలియజేశారు.

దక్షిణాది భాషా గ్రంథ మండలి కృషిని శ్రీ జకీర్ అభినందించి ఇతర రాష్ట్రాలలోకూడా ఇటువంటి సంస్థలు ఏర్పాటు కావాలని కోరారు.

గ్రంథాలయ ప్రచురణాలాలకే ఆలా చదవకూడా వున్నట్లు మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు చెప్పారు.

గోష్ఠి డైరెక్టరు శ్రీ పి. కె. మణి గోష్ఠి కార్యక్రమాన్ని వివరించారు.

చక్కెర ఉత్పత్తి తగ్గుదల

కలకత్తా, మే 18: ఏప్రిల్ 1962లో చక్కెర వుత్పత్తి 8,58,000 మెట్రిక్ టన్నులు, (కిందటేడు ఏప్రిల్ నెలలో వుత్పత్తి 4,19,000 మెట్రిక్ టన్నులు అని నేడు భారతీయ చక్కెర మిల్లుల సంఘం ప్రకటించింది.

ఏప్రిల్ 30, 1962 నాటికి 1961-62 సీజన్‌లో చక్కెర వుత్పత్తి 25,10,000 మె. ట. (నవంబర్, 1961 నుండు వుత్పత్తి చేయబడిన 55,000 మె. ట.తో సహా). (కిందటేడు ఆ సంఖ్య 27,46,000 మె.ట. (నవంబర్ 1960 నుండు వుత్పత్తి చేయబడిన 55,000 మె.ట. తో సహా.)

ఏప్రిల్ 30, నాటికి స్థాయిలవద్ద చక్కెర నిల్వ 28,92,000 మె. ట. (కిందటేడు ఆ సంఖ్య 22,17,000 మె. టన్నులు.

పంచాయతీలలో రాజకీయ ప్రమేయం

పెద్దమనిషి ఒప్పందంలా జరగాలని సూచన

ఇండోర్, మే 20: పంచాయతీ రాజ్యవ్యవస్థకు పార్టీ రాజకీయాలతో ప్రత్యేక ప్రమేయమేమీ వుండరాదని గ్రామ ఎన్నికలలో, జిల్లా పంచాయతీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలలో అధికార అభ్యర్థులను పోటీకి నిలబెట్టకుండా వుండేందుకు ప్రముఖ రాజకీయ పక్షాలన్నీ పెద్దమనిషి ఒప్పందాన్ని చేసుకోవాలని విన్న ఇచట ప్రణాళికా సంఘం సభ్యుడు, శ్రీమన్నారాయణ్ విన్నవించారు.

పాత్రిక అభ్యాసమండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో వారు నిన్న తృతీయప్రణాళికలోని గ్రామీణ పునర్నిర్మాణం గూర్చి ప్రసంగించారు.

పంచాయతీ రాజ్యాల పాలనలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి యున్నదని ముఖ్యంగా మొదటి మెట్టులో పాశ్చాత్య ప్రజాస్వామిక పద్ధతిని అనుకరించటం హానికరమని వారు పేర్కొన్నారు.

30 మంది భారతీయ డాక్టర్లకు ఉద్వాసన

బర్మా ప్రభుత్వం చర్య

రంగూన్, మే 20: విదేశీ డాక్టర్ సేవా అవసరం లేకుండా దూరంగుండు బర్మా ప్రభుత్వాలు నిర్ణయించుకొని, కంట్రాక్టుపై బర్మాలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న 30 మంది భారతీయ డాక్టర్లను తొలగిస్తూ నోటీసులు జారీ చేసింది.

బర్మాలో వైద్యుల కొరతను తీర్చుకొనేందుకు 1952 నుండి బర్మా ప్రభుత్వము విదేశీ డాక్టర్ల, ముఖ్యంగా భారతీయ డాక్టర్ల సేవను వినియోగించుకుంది. పరిమాద్దు ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకుపోయి పనిచేయడానికి బర్మాలోని వైద్యుల విముఖతే యీందుకు కారణం.

100 మందికిపైగా భారతీయ డాక్టర్లను నియమించే విషయమై శ్రీ ఉనూ ప్రభుత్వము పరిశీలిస్తుండేపని. అనందర్భంలో జనరల్ నీవిన్ శ్రీ ఉనూ ప్రభుత్వాని పడగొట్టారు. అప్పటినుండి బర్మా నూతన ప్రభుత్వము, జిల్లా ఆస్పత్రులలో బర్మాలోని యువకులే డాక్టర్లు తప్పనిసరిగా సేవచేసేటట్లు చూచేందుకై చర్యలు తీసుకుంది. 100మంది విదేశీ (భారతీయ) డాక్టర్ల నియమించే పథకాన్ని రద్దు చేసింది.

డా॥ మలాశేఖరకు సమితి సర్వపతినిధిసభ అధ్యక్షపదవి?

కొలంబో, మే 20: సమితిలో సీలంకా శాశ్వత ప్రతినిధి వన శ్రీ మలాశేఖరం సమితి సర్వపతినిధి సభకు అధ్యక్షులుగా చేయాలని సీలం విశ్వప్రయత్నం చేస్తూన్నట్లు తెలుస్తున్నది.

డా॥ మలాశేఖర, భారతదేశంలోని డా॥ రాధాకృష్ణన్ వలెనే విద్యావేత్త కవియంతి. హిందూ జాతీయతత్వాలలో ఉదయ ప్రఖ్యాతినన్న వేత్త. ఆయన 1956 లో తొలి సారిగా రష్యాకు రాయబారిగా వెళ్ళారు. అటు తర్వాత ఆయన పదవిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులయ్యారు.

స్టాలిన్ ఖండన కారణాలు

క్రుశ్చేవ్ వివరణ

పారిస్, మే 19: విశ్వ సర్వజనీయ రిపబ్లికాలోని విశ్వాసాలలో ఒక సమావేశంలో పోలియోక్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ స్టాలిన్ తన వర్గంవారిపైనే కత్తి ఝుళిపించినందున ఆయన చర్యలను ఖండించడం జరిగిందన్నారు.

వీరారాధనతత్వం విపరీతాలను పరిచిన్నడమే ఒక గొప్ప విషయమన్నారు.

స్టాలిన్ వీరారాధన తత్వాన్ని ప్రోత్సహించినందుకు, ప్రభుత్వ, పార్టీ విధానాలపైకుట్ర ఆరోపణలు వేలిచ్చి వందుకు ఆయనను ఖండించామనీ; ఖండిస్తాము" అని అన్నారు.

శత్రువులు శత్రువులపై ప్రయోగించవలసి వస్తుంకాని తమ స్నేహితులపై వేయడం ఏమి పద్ధతి అని ప్రశ్నించారు.

సరళమైన జాతీయ దృక్పథం

సాహిత్యవేత్తలకు కేంద్ర విద్యామంత్రి సలహా

మద్రాస్, మే 20: ప్రతిప్రాంతము ప్రతి సంప్రదాయానికీ ప్రత్యేక తనేమని విధముగా పరిశీలించి జాతీయ దృక్పథమును అలవర్చుకోవటం అవసరమని కేంద్ర శాస్త్రపరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ దక్షిణభాషా పుస్తక సంస్థ విశ్వరాజ్య వైజ్ఞానిక సంస్థ ప్రారంభోత్సవ సభలో ప్రారంభిస్తూ చెప్పారు.

ఈరకమైన జాతీయ దృక్పథమును పెంపొందించుటకు గాను జాతీయ కళాశాలలు (మైసూరు) విద్య రచయితలతో శిక్షణమును నిర్వహించవలసిన్నట్టు

తక్కావీ ఋణాల బకాయిల వసూలు

పంట లందేవరకూ వాయిదా వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ మే 20: రైతుల నుండి తక్కావీ ఋణాల బకాయిల వసూలు చేయటానికిగాను నియమితమైన ప్రత్యేక సిబ్బంది తన కార్యక్రమాన్ని ప్రారంభించి బకాయి ఉన్న రైతుల ఆస్తులను వేలం జాబితాలోకి ఘనమొన్నదనీ, రైతులవద్ద ధనం ఉంటే తిరుగుణం కొనుగుల తమ వసూళ్లను వచ్చే పంటల రాగానికి వాయిదా వేయాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. వి. కృష్ణారావు నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ ఈ సిబ్బందివారు రైతులను ముఖ్యంగా ఖమ్మం, మహబూబ్ నగర్ ఆదిలాబాద్ తదితర తెలంగాణా జిల్లాలలోని రైతులను జాప్తాయిబ్బందులూ పెడుతున్నారని మాకు వార్తలందు తున్నాయి. ఈ వసూళ్లు పంటల తిరుగుణమైన డిసెంబర్ ఫిబ్రవరి మాసాలమధ్య జరుగవలసింది. కాని ప్రభుత్వం సాధారణ ఎన్నికలు పూర్తి అయిన తరువాతనే ఈ వసూళ్ళు మొదలు చేసింది. వ్యవసాయ జానాని అర్థిక విషయాలు తెలిసిన వారందరికీ ఈ తరుణంలో తనవద్ద ధనం ఉండదని తెలుసు. నిజానికి ఈ సమయంలో రాయన్న వ్యవసాయ తరుగుపు ఖర్చు పెడుతోంటానికి రైతు కొత్త ఋణాలు చేసే ప్రయత్నంలోఉంటాడు బకాయిలను ఈ సమయంలో వసూలు చేయించాలని నిర్ణయించటం ప్రభుత్వానికి సబబు కాదు అని శ్రీ కృష్ణారావు వివరించారు.

ఆందువల్ల ఋణాలు రాబట్టే కార్యక్రమాన్ని ప్రస్తుతానికి ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలోనూ, ఆంధ్ర ప్రాంతంలోని పెట్టి ప్రాంతాలలోనూ వాయిదా వేయాలనీ, పంటలు వచ్చి నప్పుడు వసూలు చేయాలనీ శ్రీ కృష్ణారావు ప్రభుత్వాన్ని అర్థించారు.

హిందూ కాలేజి హైయ్యర్ సెకండరీస్కూలు, మచిలీపట్నం

అర్హత కలిగిన అభ్యర్థులుండే పక్షంలో ఈ క్రింద కాలీలకు 4-6-62 న గాని, అంతకు ముందుగానే ప్రిన్సిపాల్ గారికి చేరటటు దరఖాస్తులు కోరబడుచున్నవి. అట్టి దరఖాస్తు కారీ ఒకటి కృష్ణా తూర్పు, జిల్లా విద్యాధికారి మచిలీపట్నం వారికి పంపవలెను.

1. ఎం.ఎ., బి.ఇడి.,లు-ఇంగ్లీషు భాష
2. ఎం.ఎస్.సి., బి.ఇడి.లు-ప్రకృతి శాస్త్రములకు (సీనియర్ సైన్సు)
3. బి.ఎ. బి.ఇడి.లు లేక బి.ఎస్.సి., బి.ఇడి.లు-లెక్కలు, జీనియర్ సైన్సు, మరియు సీనియర్ సైన్సులకు
4. బి.ఎ. బి.ఇడి.లు-తెలుగుమరియు హిందీ (జీనియర్)
5. (గేడు I&II తెలుగుపండితులు
6. (కాన్ఫ్లుయన్స్ ప్రిఫర్డ్(స్పిన్నింగ్ మరియు వీవింగ్.)
7. జీనియర్ ఎడ్యుకేషన్ టీచర్లు హైయర్ & లోయర్ (గేడు)

ఎం. వీరభద్రరావు, హెడ్మాస్టరు.

అమ్మకము

హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ క్రెడింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ వారికి చెందిన కట్టడము నెం. 3-6-363 మరియు 3,506 చ॥ గజముల భూమియు అమ్మబడును. ఇవి హిమయత్ నగర్ మరియు బషీర్‌బాగ్ రోడ్ జంక్షనుదగ్గర, లిబర్టీ సినిమా కెదురుగ మంచి కేంద్రస్థానములో అమ్మకమునకు ఉన్నది.

కొనదలచువారు జనరల్ మేనేజర్ ఆఫ్ ది సొసైటీ వారికి నీలుపబడిన కవర్లయందు తేదీ 31-5-62 వరకు ఆఫీసుపని చేయు గంటలలో పంపవచ్చును. ఇతర వివరము లేవైనను ఆయనవద్దనుండి పొందవచ్చును.

(ఎం. జోగయ్య) జనరల్ మేనేజరు,
ది హైదరాబాదు కో-ఆపరేటివ్ సెంట్రల్ క్రెడింగ్ సొసైటీ లి॥ హైదరాబాదు
స్టేషన్ రోడ్, అబిడ్ సర్కిల్ సమీపం.

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి (పాసెజులు 1937)

కాశీ యాత్ర 29 రోజులు తూర్పిస్టు క్యారేజీ

22-6-1962 న రాజమండ్రినుంచి బయలుదేరును.

3 వ తరగతి టిక్కెట్టు భోజనంతోసహా 195/- మాత్రం

సింహాచలం-పూరీ జగన్నాథం-కలకత్తా-గయా-కాశీ క్షేత్రం-ప్రయాగ-అయోధ్య-లక్నో-హరిద్వారం-ఢిల్లీ-మథుర-గోకుల-గోవర్ధనం-బృందావనం-ఆగ్రా-రయల్ బాగ్-ఝాన్సీ-బెజవాడ-రాజమండ్రి చేరును. రు 25/- అడ్వాన్సు కట్టి సీటు రిజర్వుచేసుకోవలెను. పూర్తి వివరములకు:

కె. యల్. ఎన్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.

మీ జీతపు రోజును

పొదుపు దినముగా

భావించండి

సేవింగ్స్ బ్యాంకు ఖాతాలమీద వచ్చే వడ్డీ

3% P.A.

ఫిక్సెడ్ డిపాజిట్లు మీద

3 రోజులు మొదలు 5 సంవత్సరములు అంతకు పైగా కూడా పాలునకు వడ్డీ 3½% మొదలు 5% వరకు యివ్వబడును

ESTD. 1923 THE ANDHRA BANK LTD. H. O. MASULIPATAM

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం: 21/CN/1962 Dated 16-5-62

సీనియర్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్ దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారు, యీ క్రింద తెలిపిన పనులకు వేరువేరుగా సీలుచేసిన కవర్లలో ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 1 గంటవరకు టెండర్లను అందుకొనెదరు.

క్రమ నెం.	పనిపేరు	సుమారు మొత్తం విలువ	ఎర్నెస్టు మొత్తం	టెండరు ఫారం వెల	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారం జారీకి ఆఖరు తేది	ఎర్నెస్టు మొత్తము డిపాజిటుకు ఆఖరు తేది	టెండర్లు అందు కొనుటకు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
		రూ.	రూ.	రు.					
1.	అనకాపల్లి మరియు పాసపల్లి - తిరుతని-పాండవ అప్‌లైన్ నెం. 5 కి 2" వెడా గట్టి గ్రేవెల్ రాతికంకర పరిపూరా చేయుట	1,07,200	2,680	10/-	ఆరు నెలలు	15-6-62	15-6-62	18-6-62	18-6-62
2.	పుత్తూరు మరియు పూడి- పుత్తూరు - తిరుకు డౌన్ లైన్ నెం. 5 కి 2" వెడా గట్టి గ్రేవెల్ రాతికంకర పరిపూరా చేయుట	95,300	2,383	10/-	రెండు నెలలు	8-6-62	8-6-62	11-6-62	11-6-62
3.	విజయవాడ పత్తి కారాయణపురం రైల్వేకాలనీలో సిబ్బంది గృహములు కట్టుట, అంతస్తురకం-క్రిందిభాగమున 8 యూనిట్లు మొదటి అంతస్థులో 4 యూనిట్లు	39,700	993	10/-	మూడు నెలలు	30-5-62	30-5-62	4-6-62	4-6-62

పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును ముందుగా సీనియర్ క్యాషియర్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-3 వారికి, ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మరి 12 గంటలలోగా చెల్లించి, పొందిన రశీదును తప్పక టెండరుకు జతపర్చి పంపవలెను.

టెండర్లు ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మరి 3 గంటలకు తెరువబడును.

ప్రతి టెండరుపంట ఇనకంటాక్టు క్లియరెన్సు సర్టిఫికేటు తప్పక జతపర్చి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో దేని పనికై అది పంపబడి యున్నదో వివరముగా తెలియపర్చవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు, సీనియర్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్ 5 దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారినడుగుండి ఆయా పనులకు యెదురుగా తెలిపిన తేదీన మరి 12 గంటలకు ముందుగా, పనిగల ఫారము ఒకటికి క్రింద రు. 10/- బు చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌను, మద్రాసు-3 వారికానీ లేక దక్షిణ రైల్వేవారి మరి యే స్టేషన్‌మాస్టరుగారికి చెల్లించి పొందిన రశీదును కాపులుచేసి పొందవలెను.

డెంటానిక్

అంటీ సెప్టిక్ టూత్ పౌడరు



పాదా మంచి స్టోర్లలో లభించును.

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి: కొయ్యూరు.

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు అర్. ఎల్. గౌండర్ & కం॥ 59, బందరుపేట, మద్రాసు-1.

ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ, మమ్మువీధి, విజయవాడ-1 & విజయనగరం.

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ వైశాఖ బహుళ తదియ 1962 సం॥ మే 22 మంగళవారం సూ॥ తదియ సా. 7-11; మూల సా. 6-37; వర్జ్యం సా. 5-1 ల 6-37 తు॥ వర్జ్యం రా. 4-7 ల॥ బు॥ చవితి మే 23 బుధవారం సూ॥ చవితి సా. 6-12; పూర్వాషాఢ సా. 6-22; శేషవర్జ్యం 5-42 తు॥ వర్జ్యం రా. 2-12 ల 3-46 తు॥

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
పరపర యుత్రేయము తన మనంబున కగు దా
కొనుటకు పని సేయుటకిని
వకాయజము పరమభర్మపథముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ వైశాఖ బహు॥ తదియ
మంగళవారం

రాష్ట్రంలో పరిశ్రమలు

రెండు ప్రణాళికలు అమలు జరిగి మూడో ప్రణాళిక ప్రారంభం అయిన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ వంటి వెనకబడిన రాష్ట్రాలపట్ల ప్రణాళికాపద్ధతి అభివృద్ధి అభివృద్ధినిరోధకంగా మాత్రమే పర్యవసిస్తున్నది గాని, అభ్యుదయకరంగా పరిణమించడం లేదని అభివ్యక్తం అవుతున్నది. ఇందుకు కారణాలు ఏవైనప్పటికీ, కళ్లకు కన్పిస్తున్న పరిస్థితి ఇదే.

ఈ విధమైన అభివృద్ధిలో వున్న ఇంకో లోపం ఏమిగా కన్పిస్తున్నదంటే, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం స్వయంగా ఏమి చేసేందుకూ లేదు; అట్లా అని ఆయా రాష్ట్రాల అవసరాలను గ్రహించి వాటి వెనకబడిన తనాన్ని గమనించి ప్రణాళికా సంఘం వ్యవహరిస్తుందా అంటే అదీ కన్పించదు. ఈ కారణం [illegible] ఎదుగుదలలో వున్న రాష్ట్రాలు ఎదుగుదలలో రాజకీయంగా పరపతిలేని రాష్ట్రాలుగా ఉద్ధతుల మధ్య సన్నకారు జనం నలిగి పోయినట్లు, నలిగి పోతున్నాయి.

ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రథమ ఉదాహరణం. ఈ రాష్ట్రంలో అభివృద్ధికి నిజంగా దోహదం చేకూర్చే ఏ పనిజరగాలన్నా కాలహరణం అయిపోతున్నది. ప్రాజెక్టులను తీసుకు చూసినా, విద్యుదుత్పత్తి వ్యవహారాన్ని తీసుకు చూసినా, లేక రవాణాసౌకర్యాల సంగతి ఆలోచించినా పరిస్థితి ఇదేవిధంగా కన్పిస్తున్నది. మరి ఇందులో ఏ ఒక్కటాంగు కుదరక పోయినా రాష్ట్రం అభివృద్ధి వెనకబడిపోతుంది. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యాన్ని పరిశీలిస్తే కన్పించే విషయం ఇది ఒక్కటే కాదు, ఈ అభివృద్ధి సమంగా గాక అసమంగా సాగుతున్నది. ఆ కారణం చేత రాష్ట్రం రాజకీయంగా, సాంఘికంగా ఆర్థికంగా అనేక విచరిణామాలకు లోనుకావలసివస్తున్నది.

రాష్ట్రంలో ఈ పరిస్థితి తొలగి నిజమైన అభివృద్ధి సాధించాలి అంటే, పరిశ్రమలను పెంపొందించడానికి పూనిక వహించకతప్పదు. పట్టి లఘుపరిశ్రమలతోను, కుటీర పరిశ్రమలతోను లాభం లేదు. వాటివల్ల కొంత మేలు జరిగినా పూర్తి ప్రయోజనం కలగదు. అందుకే భారీ పరిశ్రమలుకూడా అవసరం అవుతున్నాయి.

భారీపరిశ్రమల స్థాపనకు అవసరమైన హంగులన్నీ ఒక [illegible] నిర్మాణమైన హంగులను కొన్నింటిని జత చేస్తే సేగాని పనిజరగదు. ఈ రెండోరకం హంగులే మన రాష్ట్రంలో కొరవడివున్నాయి.

అవి (1) విద్యుచ్ఛక్తి; (2) సాంకేతిక నైపుణ్యం (3) రవాణా సౌకర్యాలు. ఈ మూడుహంగులను జరిగిన రెండు ప్రణాళికల కాలంలో మనం సమకూర్చుకోలేక పోయాము. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి విషయంలో మన అంచనాలు, ప్రయత్నాలన్నీ అస్తవ్యస్తం అయిపోయినాయి. దీని ఫలితంగా రాష్ట్రంలో బ్రహ్మాండమైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడింది. విద్యుదుత్పత్తికి ఎన్నో నదీజలాశయాలు వుండి రాష్ట్రం ఈ రకంగా బాధపడవలసి వస్తున్నది అంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ చూపించలేదని, కేంద్రం, ప్రణాళికాసంఘం అనాదరంచేశాయని అర్థంచెప్పకోతప్పడంలేదు.

ఎప్పుడైతే జలవిద్యుత్కర్మాగారాల నిర్మాణం ఆలస్యం అవుతుందని తెలిసిపోయిందో అప్పటినుంచీ అయినా ప్రభుత్వం చిన్న చిన్న విద్యుత్కర్మాగారాల నిర్మాణానికి గట్టి కృషిచేసి వుండవలసింది. నిజం ఆలోచిస్తే, మన రాష్ట్రంలో భారీ జలవిద్యుత్కేంద్రాలకు ఎన్ని విసులు బాట్లు వున్నాయో, లఘు విద్యుత్కేంద్రాలకు కూడా అన్నీ వున్నాయి. విద్యుచ్ఛక్తి లేక పోతే, ఏ విధమైన అభివృద్ధి గాని సాధించలేమని స్పష్టంగా గ్రహించి వున్నట్లయితే పాలకులు ముందునించీ దీనికే ప్రాధాన్యాన్ని ఇచ్చి పని చేసి వుండేవారు. అది జరగనందువల్లనే రాష్ట్రం ఇప్పుడు చిక్కుల్లో పడిపోయింది.

కేంద్రం కూడా ఇప్పుడు భారీ విద్యుత్ కేంద్రాల నిర్మాణం విషయంలో చప్పరించి వేస్తున్నది. అంతేగాక మూడో ప్రణాళిక అంతానికి విద్యుచ్ఛక్తి కొరతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించ లేనని కూడా అంటున్నది అంటే అర్థం ఏమిటి? ఈ విద్యుచ్ఛక్తి కొరత ఎక్కువగా వున్నవి ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు కొన్ని మాత్రమే దేశంలోవున్నాయి. ఇప్పుడు ఆ యా రాష్ట్రాల విషయంలో తాను చేయగల్గింది ఏమీలేదని కేంద్రంఎరుకపరుస్తున్నది. కాబట్టి రాష్ట్రాలు ఈ విషయంలో పూర్వపు మార్గాలనుపదిలికొత్త మార్గాలను అనుసరించవలసి వుంది.

అది ఇది: విదేశీ సహాయం లభించే లఘు విద్యుత్కేంద్ర నిర్మాణ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు తయారు చేసుకోవాలి. ఆ కార్యక్రమాలను కేంద్రం ఆమోదించేట్లు చూసుకోవాలి. అంతేగాక ఇరిగేషన్ క్రింద, మరికొన్ని పద్దుల క్రింద ఆర్థికంగా వినియోగిస్తున్న మొత్తాలను, విద్యుదుత్పత్తి కార్యక్రమాలకు, రవాణా సౌకర్యాల నిర్వహణకు బదిలీ చేసుకోవాలి. కాని పథంలో ధనాభావంవల్ల ముఖ్యమైన ఈ కార్యక్రమాలు నిల్చిపోతాయి. ఇప్పుడు జెకోస్లావాకియా లఘు విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి కొన్ని పరిశ్రమల స్థాపనకు, ఆర్థికము, యాంత్రికము, సాంకేతికము అయిన సహాయాన్ని చేకూరుస్తానంటున్నది. "ప్యాకేజ్ పవర్ ప్లాంటు"లను సరఫరా చేస్తానంటున్నది. వీటి ఖరీదు కూడా పెద్దగా వున్నట్లు లేదు. ఇవి శాశ్వతంగా పని చేస్తాయాఅంటే చేయకపోవచ్చు కాని శాశ్వతమైన ఏర్పాట్లు జరిగేలోపల, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తిని సమకూర్చి పెడతాయి. అంతేగాక, రాష్ట్రానికి అత్యవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని సమకూరుస్తాయి. కాబట్టి ఈ రకమైన సహాయాన్ని వినియోగించుకొని రాష్ట్రంలో పరిశ్రమలను పెంపొందించుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు వ్యాపారస్తులు కూడా ఇక శ్రద్ధ వహించాలి.

టర్బయిన్ లు కొనుగోలు

విదేశీ ద్రవ్యంకోసం విశ్వప్రయత్నం

హైదరాబాదు, మే 21: విద్యుత్ కొరతను కొంతవరకు తగ్గించేందుకు థర్మల్ గ్యాస్ టర్బయిన్‌లను కొనుటకుగాను భారతప్రభుత్వమునుండి విదేశీద్రవ్యము విడుదలకోసము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తున్నది.

అమెరికాలో ఆంధ్రప్రదేశ్ కోసము గాస్ టర్బయిన్‌లు సిద్ధముగా వున్నాయనీ భారతప్రభుత్వము విదేశీద్రవ్యమును విడుదలచేయగానే గాస్ టర్బయిన్‌లు చేరగలవని అధికార ప్రతినిధి ఒకరు పత్రికాప్రతినిధులకు తెలియజేశారు. ఒక్కొక్క టర్బయిన్ కు 11 వేల కిలోవాట్లు వుంటుంది. ఖర్చు 75 లక్షలు అవుతుంది:

ఢిల్లీలోని మన ఏజంటు, ఉద్యోగులు, మంత్రుల ద్వారా కృషి జరుగుతోందనీ, రాష్ట్ర అవసరాన్ని గమనించి కేంద్రము త్వరలో నే విదేశీద్రవ్యమును విడుదల చేయగలదని ఆశిస్తున్నామని అధికార ప్రతినిధి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరత కొంతకాలంపాటు వుండగలదనీ ప్రజలు సహకరిస్తే జూలైవరకు ఇబ్బంది తగ్గుతుందని ఆయన అన్నారు. 20% కోతలు అమలు జరిగిన తిరువాతి నెలల్లో 8 వేల కిలోవాట్ల శక్తి కలిసివచ్చిందని చెప్పారు.

అర్జెంటీనా పార్లమెంట్ రద్దు

బ్యూనస్ ఎయిర్స్, మే 21:— కొత్త ప్రతినిధులసభ ఏర్పడేవరకు అర్జెంటీనా పార్లమెంటు సమావేశపరాయిదా వేస్తూ, దేశంలోని అన్ని రాజకీయపక్షాల కార్యకలాపాలను రద్దుచేస్తూ ప్రభుత్వం నిన్న నొక డిక్రీ జారీచేసింది. ఇక అధ్యక్షుడు జోస్‌మారియా గ్వడో పాయందపిళ్లల మద్దతతో ఏకస్వరాధిపత్యం వహించడానికి యీ ఉత్తరువు అవకాశమిస్తుంది.

ఖుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ

ఆరుగురు సభ్యుల కోఆప్షన్

నెల్లూరు, మే 21: ఖుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితికి ఆయా ప్రత్యేక వర్గాల తరఫున ఈక్రిందివారు కోఆప్టు సభ్యులుగా ఎన్నికైనారు.

ఈ ఎన్నికలను గూడూరు మైనర్ డిప్యూటీ కలెక్టరు ఎన్నికోద్యోగిగా వ్యవహరించారు. సమావేశానికి 27 గురు సభ్యులు హాజరైనారు. ఎన్నిక కాంగ్రెసు, కాంగ్రెసు వ్యతిరేకవర్గాల క్రింద జరిగింది. కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయి ఇండిపెండెంట్లు గెలిచారు.

కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనవారు:

మహిళలు: శ్రీమతి పులిఇంద్రమ్మ, శ్రీమతి పి. కళ్యమ్మేనమ్మ.

హరిజనులు: శ్రీయం. పెంచలయ్య, శ్రీ బి. వెంకయ్య.

గంగుసేవకులు: శ్రీ షేక్ కాశీమ.

వ్యవసాయం: శ్రీ పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికైనారు.

ఎన్నికలో పోటీచేసిన ఇండిపెండెంట్లకు 15 ఓట్లుమాత్రమే. కాంగ్రెసువారికి 12 ఓట్లు వచ్చాయి. కొంతమంది కాంగ్రెసువారికి ఓట్లుపడినా రాలేదు.

ఈ ఎన్నిక సందర్భమున నెల్లూరు డి. వై. ఎస్. పి. మంచి బందోబస్తు ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

కార్పొరేషన్ ఉపఎన్నిక

డి. యం. కె. అభ్యర్థి విజయం

మద్రాస్, మే 21: 16 వ డివిజన్ (అమ్మన్ కోయిల్) నుండి కార్పొరేషన్‌కు నిన్న జరిగిన ఉప ఎన్నికలో ద్రవిడ మున్నేట్ర కజగం అభ్యర్థి శ్రీ కె. గోవిందస్వామి ఎన్నికైట్లు ప్రకటించబడింది.

ఓటింగ్ వివరాలు:

మొత్తం ఓటర్లు	5,500
పోలైన ఓట్లు	3,724
శ్రీ కె. గోవిందస్వామి (డి. యం. కె.)	1,897
శ్రీ లోకయ్యనాయుడు (కాంగ్రెస్)	1,827

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్

నేడోజరవరంలో కార్యాలయ కృషలనీ విజయవంతమైనప్పుడు, శ్రీకృష్ణమీనన్ లోను ప్రభుత్వ విధానాలలోను ప్రజలకుగల అకుంఠిత విశ్వాసానికి ప్రబల తార్కాణంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరోఉత్సాహంతో పొంగిపోయారు. అయితే డా. కైలాసనాథ కట్జూ, శ్రీ నిజలింగప్ప యింకా మరికొందరు నాయకుల విషయంలో మళ్లీ ఆదే నాయకత్వం, ఓటర్లిచ్చిన తీర్పును పక్షపాతంగా చిత్రించటం విచిత్రంగా వుంది.

కాని డా. కట్జూ, శ్రీ నిజలింగప్ప రాష్ట్ర శాసనసభలకు తిరిగి ఎన్నికైనారు. ఇటీవలి ఎన్నికలలో ఒక జనసంఘం అభ్యర్థి చేతులో ఓడిపోయిన ఉత్తరప్రదేశ్ అర్థికమంత్రి శ్రీ హనగోవిందసింగ్ ఎగువసభద్వారా మళ్లీ శాసనసభలో ప్రత్యక్షమైనారు. మరో పరోక్షాధికారి మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ లాంటి వ్యక్తి గూడా శాసనసభ్యుని ప్రతిపత్తి లేకుండా ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తన విధులను నిర్వహించలేరని తేలిపోయింది. మళ్లీ ఆయనకు మంత్రి పదవి ఏదీ కట్టబెట్టబోవటం లేదు గూడా. ఉత్తరప్రదేశ్‌లో తినకు సంధివించిన ఓటమికి ఏమాత్రం నిరుత్సాహపడకుండా మైసూర్‌లో విజయం చూరగొనాలనే ఆశతో యిప్పుడక్కడికి రాజకీయయాత్ర సాగిస్తున్నారు.

ఓడిపోయిన మంత్రులు, నాయకుల పునరావాసానికి ఒక్క సురక్షితమైన నియోజకవర్గాలు చూపించటంతో పరిపుష్టపటంలేదు. ఎన్నికలో ఓడిపోయిన ఒక కేంద్ర ఉపమంత్రికి, సంయుక్త కార్యదర్శి హోదా, జీతముగల కేంద్రప్రభుత్వ ఉద్యోగం ఒకదానిని యిట్టే వలనే కట్టబెట్టారు.

అలాంటి పరిస్థితులలోనే ఉన్న ఆయన "సహచరులకికూడా ప్రస్తుతం ప్రభుత్వ అజమాయిషీలోఉన్న పనికటి ముందా సంస్థలో ఒకదానికి పాలనాధికారిగా నియమిస్తున్నారు. ఇదే తిరవాకు చెందిన మరో వ్యక్తికి ప్రణాళికాసంఘ సభ్యత్వ పదవిని దాదాపు ఖాయంచేసి మళ్లీ యిప్పుడు యింకో ఉద్యోగం ఏదైనా చూపించాలని ఆలోచిస్తున్నారు.

ఓటుపడిన అభ్యర్థికి వెంటనే మరో ఉన్నతోద్యోగం చూపించటం యిప్పుడు కొత్తేమీకాదు. ఇది సంప్రదాయంగా వస్తున్నదే. 1952 లో శ్రీ మొరార్జీదేశాయ్ ఎన్నికలలో ఓడిపోయి తిరిగి ఎన్నికకాకుండానే బొంబాయి ముఖ్యమంత్రిపదవిస్వీకరించారు. అది రాజ్యాంగ విరుద్ధమే అయినప్పటికీ శాసనసభలో విజయాన్ని చూరగొన్నపార్టీ, మొత్తంగా ఆయన వెనక నిలబడ్డది కాబట్టి బహుశః అదర్శమను సమర్థించుకోగలిగారు.

శ్రీ నిజలింగప్ప తిరిగి అధికారంలోకి రాకుండటానికి పది సంవత్సరాలనాడు [illegible] ఉన్నపరిస్థితికి కొంత సామ్యం గోచరిస్తుంది. పార్టీయావత్తూ తనను బలపరచక పోయినప్పటికీ కనీసం తాను ప్రాదిచేసి ప్రస్తుతస్థాయికి తీసుకొనివచ్చిన మెజారిటీ వర్గమైనా ఆయనకు విధేయతగాఉంటూ ఆయనే తన నాయకుడు కావాలని కోరుతున్నది. ప్రస్తుతమైసూర్ ముఖ్యమంత్రి బాహాటంగా మాచించిన విధంగా శ్రీ నిజలింగప్ప మొదటినుంచి చివర వరకు ఒకే విధమైన కొత్తిన్యాన్ని మన నీతిని అనుసరిస్తూ వచ్చారు. ఎన్నడో ఒక రోజున విధిగా తిరుగుబాటు పెచి తీరుతుంది. ఒక పక్క కమ్యూనిస్టు సైద్ధాంతిక జీవితంలో కనీవ్యూహి యన్ తిరిగి ప్రత్యక్షమైనా గూడా పరిహార్దు సమస్యపై పైనీయులు మరింత న్యాయమైన వైఖరిని ప్రదర్శించగలరని నట్టిగా చెప్పే వీల్లేదు. ఏమైనప్పటికి పైనానుంచి ఆదేశమంది నిర్వాసులు తిరిగి వస్తున్నట్లు హాంకాంగ్ వార్తలు సూచిస్తున్నదానిని బట్టి యీ కొరుపంటల "కతిపుష్పాలు" బకనించక ముందే వాడిపోతున్నట్లు స్పష్టపడుతున్నది.

శ్రీ నెహ్రూ ప్రసంగంలోని యితర భాగాలు చైనా భారత సమస్యను బాగా వాస్తవికంగానే చిత్రించాయి. ఈ సందర్భంలో పరిహార్దు మీద నిష్పక్షపాతీకరణ మండలం ఏర్పాటును గురించి చైనాను శ్రీ నెహ్రూ చేసిన ప్రతిపాదన కొత్తదేమీ కాకపోయినప్పటికీ అందులో ప్రాధాన్యం ఏదీ లేకపోలేదు.

ఒక పరిష్కారానికి తొలిచర్యగా, వివాద ప్రాంతంనుంచి ఉభయులూ తమ సైన్యాలను వెనుకకు పిలవాలని 1959 లో ఆయన సూచించినప్పుడు ఆ ప్రతిపాదన ఏకపక్షంగా ఉన్నదని చెప్పి చైనీయులు దానిని వెంటనే త్రోసిపుచ్చారు. అప్పట్లో భారతదేశం, యీ ఉపసంహరణ పద్ధతుకు బాగా యివతలనే ఉన్నందువల్ల యీ ప్రతిపాదన చేయటంలో తాను త్యాగం చేసేందేమీలేదు. గత రెండు సంవత్సరాలలోను భారతరక్షణబలాలు పరిహార్దు ప్రాంతాన్ని స్వాధీన పరచుకోవటంలో బాగా పురోగమించాయి. భారతదేశం తన రక్షిత ఆధీనాలన్నిటినీ పటిష్టం చేసుకున్న యీ తరుణంలో, యీ ప్రతిపాదన మళ్లీ యిప్పుడు చేయబడ్డది. పెకింగునుంచి యిటీవల అందిన లేఖలనుబట్టి యీ ప్రతిపాదన చైనాకు కూడా మొదటినుంచి చివర వరకు ఒకే విధమైన కొత్తిన్యాన్ని మన నీతిని అనుసరిస్తూ వస్తోంది. ఎన్నడో ఒక రోజున విధిగా తిరుగుబాటు పెచి తీరుతుంది. ఒక పక్క కమ్యూనిస్టు సైద్ధాంతిక జీవితంలో కనీవ్యూహి యన్ తిరిగి ప్రత్యక్షమైనా గూడా పరిహార్దు సమస్యపై పైనీయులు మరింత న్యాయమైన వైఖరిని ప్రదర్శించగలరని నట్టిగా చెప్పే వీల్లేదు. ఏమైనప్పటికి పైనానుంచి ఆదేశమంది నిర్వాసులు తిరిగి వస్తున్నట్లు హాంకాంగ్ వార్తలు సూచిస్తున్నదానిని బట్టి యీ కొరుపంటల "కతిపుష్పాలు" బకనించక ముందే వాడిపోతున్నట్లు స్పష్టపడుతున్నది.

శ్రీ నెహ్రూ ప్రసంగంలోని యితర భాగాలు చైనా భారత సమస్యను బాగా వాస్తవికంగానే చిత్రించాయి. ఈ సందర్భంలో పరిహార్దు మీద నిష్పక్షపాతీకరణ మండలం ఏర్పాటును గురించి చైనాను శ్రీ నెహ్రూ చేసిన ప్రతిపాదన కొత్తదేమీ కాకపోయినప్పటికీ అందులో ప్రాధాన్యం ఏదీ లేకపోలేదు.

ఒక పరిష్కారానికి తొలిచర్యగా, వివాద ప్రాంతంనుంచి ఉభయులూ తమ సైన్యాలను వెనుకకు పిలవాలని 1959 లో ఆయన సూచించినప్పుడు ఆ ప్రతిపాదన ఏకపక్షంగా ఉన్నదని చెప్పి చైనీయులు దానిని వెంటనే త్రోసిపుచ్చారు. అప్పట్లో భారతదేశం, యీ ఉపసంహరణ పద్ధతుకు బాగా యివతలనే ఉన్నందువల్ల యీ ప్రతిపాదన చేయటంలో తాను త్యాగం చేసేందేమీలేదు. గత రెండు సంవత్సరాలలోను భారతరక్షణబలాలు పరిహార్దు ప్రాంతాన్ని స్వాధీన పరచుకోవటంలో బాగా పురోగమించాయి. భారతదేశం తన రక్షిత ఆధీనాలన్నిటినీ పటిష్టం చేసుకున్న యీ తరుణంలో, యీ ప్రతిపాదన మళ్లీ యిప్పుడు చేయబడ్డది. పెకింగునుంచి యిటీవల అందిన లేఖలనుబట్టి యీ ప్రతిపాదన చైనాకు ఎంతో వేదనను బహుశః అగౌరవాన్ని విధిమైన కొత్తిన్యాన్ని మన నీతిని అనుసరిస్తూ వస్తోంది. ఎన్నడో ఒక రోజున విధిగా తిరుగుబాటు పెచి తీరుతుంది.

ఈ ప్రతిపాదనను తోసు, ఒక విధ్వంసానికి పూనుకోవటం చైనీయులకు అక్కడ ఎప్పటికి ఉపయోగించుకోవటానికి వీలు కలిగిన ఒక ప్రధానమంత్రి మాచించటం. దానికి మరింత ప్రాధాన్యాన్ని, సమంజసత్వాన్ని చేకూర్చినట్లు అయింది.

మహాదారణమైనపదవులందుకోగూడిన ఏప్రిల్ 80 నాటి పెకింగ్ తీర్పు భారతప్రభుత్వం జపాను, న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి ఈ భాగం ఉంది. పార్లమెంటులో శ్రీ నెహ్రూ ప్రసంగించిన మరుసటిరోజున యీ జపాను అందజేయబడ్డది కాబట్టి ఉభయపైన్యాల ఉపసంహరణ ప్రతిపాదికపై అనంప్రదింపులు జరగాలనే అభ్యర్థనం అందులో భాగంగా ఉండి ఉంటుంది. కాబట్టి గత కొద్ది వారాలుగా అంతర్జాతీయ పత్రికలలో వెలువడుతున్న ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంలో కొంతి తెలిసి నలిగించి ఉండాలి.

తాము శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నామని చెప్పుతున్న చైనీయులు, ప్రతిష్టకోల్పోకుండా అలాంటి పరిష్కారాన్ని కోరటానికి వారి కొక అవకాశాన్నిగూడా అది కల్పించి ఉండాలి.

ఈ ప్రతిపాదనకు చైనీయులు ఏ విధంగా వ్యవహరించేది చెప్పటంకష్టం. వివాద ప్రాంతంలో భారత సైనికబలం వృద్ధి చెందినందుకు వారు తబ్బిబ్బై పోతున్నారు. అయినా పరిష్కారానికి వారింకా మొగ్గు చూపటంలేదు. అలాంటి భావంవారికి కలిగి ఉన్నట్లయితే కాశ్మీర్ పరిహార్దు నిర్ణయానికి పాకిస్తాన్‌తో వారు ఒప్పందం చేసుకొని ఉండేవారు.

పరిహార్దు విషయంలో భారతదేశం బలాన్ని దృష్టిలో పెటుకొని మాట్లాడే స్థితికి యింకా రాలేదు. అయినప్పటికీ చైనా, భారత "సన్నద్ధతలోని అంతరాన్ని" ప్రపంచానికి తెలియజేయటానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటోంది. ఈ సందర్భంలో యింకా అర్థవంతమైన ప్రశ్నలు [illegible] ఆ విధంగా [illegible] ప్రతిపాదన [illegible] పరిహార్దు రక్షణ పని [illegible] పోయింది. [illegible] బలం [illegible] వ్యాఖ్యానించాయి. [illegible] మార్గాలు [illegible] వ్యాఖ్యానించాయి. [illegible] పోతోతినిఅక్రమించివాడుతోభాగాన్ని [illegible] మళ్లీ యీ సంవత్సరంలోనూ [illegible] పనింది.

భారత పరిస్థితిలో ఆర్థిక అభివృద్ధిని [illegible] ఉండటం వల్ల [illegible] రెండుసందర్భాలలో, [illegible] పరిస్థితులలో భారతదేశం [illegible] పెరుగుతున్న రెండు సన్నద్ధతలకు [illegible] సమర్థించుకోగలిగిన [illegible] యింకా [illegible] ఎంతో [illegible] ఉన్నది.

* * *

పత్రికా రచయితలతో మాట్లాడేటప్పుడు శ్రీకృష్ణమీనన్ [illegible] కోల్పోవటంలో [illegible] ఏమీలేదు. పోలియాన్ బోనాపార్టిజమ్‌నాలు కొనుగోలు గురించి కిందటి బుధవారంనాడు కొందరు విలేఖరులు ఆయనను ప్రశ్నించినప్పుడు ఆయనకు కోపంవచ్చింది. వారడిగిన సమాచారం చెప్పటానికి నిరాకరించటంమాత్రమే కాకుండా జాతీయ భద్రతను లక్ష్యపెట్టి ఆయన వారిని కోపంగా మందలించారు.

రష్యన్ మిగ్ విమానాల కథనాన్ని ప్రకటించటము, దానిపై అమెరికా, బిటన్‌లనుంచి నిరసనలు రావటము, ప్రభుత్వాన్ని యిరకాటంలో పెట్టాయనటంలో సందేహంలేదు. అంతేకాని అది జాతీయ భద్రతమీద ఏవిధంగా పబ్లిసిటీనిలించి ఉండాలి.

తాము శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నామని చెప్పుతున్న చైనీయులు, ప్రతిష్ట క

రాష్ట్రాలలో విద్యుత్ కొరత తీర్చడానికి ప్రభుత్వ చర్యలు

లోక్‌సభలో మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రకటన

న్యూఢిల్లీ, మే 21: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, మైసూరు రాష్ట్రాలలో విద్యుత్‌కొరతను అధిగమించేందుకు తీసుకున్న చర్యలను విద్యుత్, యిరిగేషన్ శాఖల మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

తమమంత్రిత్వశాఖ పద్దుల గ్రాంటుపై జరిగిన చర్చను ముగిస్తూ, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం యిలా చెప్పారు.

బీహార్, బెంగాల్, దామోదర్ లోయప్రాంతాలలో విద్యుత్ కొరతను తీర్చేందుకు సర్వే కమిటీ పిఛాగ్నా చేసిన పథకాలలో నాలుగు వాటిని ప్రభుత్వము మంజూరు చేసింది. ఆ పథకాల అమలుకు అవసరమైన విదేశీ ద్రవ్యాన్ని సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోబడుతున్నవి. రాష్ట్రాలలోని తీవ్ర విద్యుత్ కొరతను తీర్చడానికిగాను ఒక్కొక్కటి 10 వేల కిలోవాట్ల విద్యుత్‌ను వుత్పత్తి చేయగల 6 ప్యాకేజీ యూనిట్లు సమకూర్చుకోబడుతున్నవి. రిప్యాసుండి విద్యుత్ ఉత్పత్తి పరికరాలను పొందటానికి గూడా కృషి జరుగుతోంది.

'చైనా పత్రిక'పై కఠిన చర్యలు

తీసుకోనున్నట్లు లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21: దౌత్య నియమాలను వుల్లంఘించి సరిహద్దు సమస్యపై భారత్‌కు చైనాపంపిన లేఖలను ప్రకటించినందుకు న్యూఢిల్లీలోని చైనా కార్యాలయపు ప్రచురణ 'చైనాటుడే' పై భారతప్రభుత్వం కఠినచర్య తీసుకుంటుందని నేడు లోక్‌సభలో కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడించేశారు.

'న్యూఏజ్' పేపర్ ముద్రాపకులపై చర్యతీసుకునే విషయంకూడా పరిశీలింపబడుతున్నదని వారు తెల్పారు.

మే 5 వ తేదీ పత్రికలో 'చైనా టుడే' భారతసేనలు చైనా సరిహద్దులోకి ప్రవేశించినట్లు అరోపిస్తూ అధికారవర్గం నివేదికలో చైనీయులకు జాతిపాటిగావున్న భాగాలను కప్పంగా పేర్కొంటూ ఏప్రిల్ 21 [illegible] విదేశాంగ మంత్రి వ్రాసిన లేఖను ప్రకటించింది. ఆవిషయం భారత ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, అని భారత సరిహద్దులపై వరాలు చేయటం, దౌత్య నియమాలను వుల్లంఘించటం కాదాఅని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

శ్రీమతి మీనన్ సమాధానమిస్తూ ఈ విషయమై చైనా ప్రతినిధివర్గానికి భారత్ తన అసంతృప్తి తెలియచేసిందని 'చైనా టుడే' ప్రతులు, అనువాదాలన్నింటినీ కూడా స్వాధీనపరచాలని కోరిందని తెల్పారు.

శ్రీశైలంలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

శ్రీశైలం, మే 21: దేవాలయ సూచనలప్రకారం ఈ నెల 19 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవము శ్రీశైల దేవస్థానంలో జరిపబడినది. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జునస్వామి, శ్రీ భ్రమరాంబాదేవి ఆలయాలలో, కర్నూలు హెచ్. ఆర్. అండ్ సి. ఇ. డిపార్టుమెంటు డిప్యూటి కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ల పర్యవేక్షణలో పూజాభిషేకములు జరుపబడినవి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి, తదితర సిబ్బంది, స్థానికోద్యోగులు, భక్తులు ముఖ్యమంత్రి జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరికి ప్రసాదము, మిఠాయి పంచబడినది.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, మే 21: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ రాయలసీమజిల్లాల పర్యటననుండి తిరిగి వచ్చారు.

ముఖ్యమంత్రి మరల 25 వ తేదీన విమానమునకు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశమునకు అధ్యక్షత వహించుటకు న్యూఢిల్లీ వెడలారు. 28 వ తేదీన విమానములో ఢిల్లీలో బయలుదేరి సరాసరి మద్రాస్ వెడతారు. 29 వ తేదీన ఆంధ్ర మహిళాసభ రజతోత్సవమునకు అధ్యక్షత వహిస్తారు.

ఫారవర్డ్ కంటాక్టు సభ్యుల్ల సమావేశం

బెంగాల్ లో

కలకత్తా: బొంబాయి: కె 2 వ మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్ చట్టం మెనర్సు ఆర్. ఎల్. గౌండ్ అధ్యక్షత 59, బందరువీధి, మధ్యరాష్ట్రీయ ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్ పామెనర్సు సత్యనారాయణ తాత, ఈ మార్కెట్టులో కుమ్మరివీధి, విజయవాడ.

చైనా భూభాగంపై అతిక్రమణ

భారత్‌కు పెకింగ్ కొత్త అధిక్షేపణ

హాంకాంగ్, మే 21: చైనా భూభాగమును భారతీయ సేనలు 'అతిక్రమించినట్లు' చైనా ప్రభుత్వము భారతి ప్రభుత్వానికి తీవ్ర అసమ్మతి తెలియజేసిందని న్యూ చైనా వార్తాసంస్థ నేడు వెల్లడించింది.

గాజులు దొంగతనం: బాలుని అరెస్టు

హైదరాబాదు, మే 21: రిక్షావానికి టోకరావేసి ఒక బాలిక చేతిగాజును అపహరించిన బాలుని వుదంతం వెలుగులోకి వచ్చింది.

వారం రోజులక్రితం టాప్‌ఖానాలో ఈ పిల్లవాడు ఒక రిక్షావానిని బ్రతిమాలి రిక్షామీద ఇద్దరి పిల్లల్ని (అన్నా చెల్లెళ్లు) ఒక మిఠాయికొట్టుకు తీసుకుని వెళ్లాడు. కొట్టు రాగానే పిల్లలకు రెండణాలు పెట్టి కొనిచ్చి రిక్షావానిని పంపివేశాడు. తర్వాత ఆ పిల్లల్ని ఒక నిర్జన ప్రదేశానికి తీసుకునివెళ్లి బాలిక చేతిగాజు తీసుకుని పారిపోయాడు.

కొన్ని రోజులు గడిచిన తర్వాతి పిల్లవాడు ఆ ధరణాన్ని అమ్మమాపుతూ వుండగా పోలీసులు అరెస్టు చేశారు. సినిమాలు చూడటానికి దొంగతనం చేసినట్లు అతడు పోలీసులకు చెప్పాడు.

సనత్‌నగర్‌లోని ఇళ్లు

హైదరాబాద్, మే 21: కేవలం పారిశ్రామిక కార్మికులకోసం సనత్‌నగర్‌లో నిర్మింపబడిన ఇళ్లు వారు నివసించటాని కివ్వబడటంలేదని ఈ విషయాన్ని పరిశీలించి కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టవలసిందిగా బయో-కెమికల్ సింథెటిక్ ప్రొడక్ట్స్ కార్మిక యూనియన్ [illegible] కార్యదర్శి [illegible] హాలు, సంయుక్త కార్యదర్శి [illegible] ఎన్. రాయ్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

అన్నదాన సమాజమునకు విరాళం

మద్రాస్, మే 20: శ్రీ శ్రీ కాశీవాస అరుల్ నంది తంబిరన్, కాశీమఠం తిరుప నందాల్ శ్రీలశ్రీ ఆది కుమార గురు పరస్వామి వారి కోత్సవము సందర్భమున 22 వ తేదీన 365 మందికి అన్నప్రదానము చేసే నిమిత్తము రు. 150 లు పంపారు.

మద్రాసుకు రాష్ట్రపతి రాక

26 న పౌరసన్మానం

మద్రాస్, మే 21: రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడికి వచ్చి వస్తూకు 26 వ తేదీన మీనంబాక్కములో రాజలాంఛనాలతో స్వాగతము ఇవ్వబడుతుంది.

రాష్ట్రపతి ప్రత్యేక విమానములో ఢిల్లీనుండి ఉదయం 11 గంటలకు దిగుతారు. త్రిదళాధిపతి చెందిన పైనికులు గౌరవాభివందనము చేస్తారు.

ప్రస్తుతము ఉదకమండలంలో వున్న ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ రాష్ట్రపతికి స్వాగతము చెప్పేందుకు మద్రాస్ వస్తారు. సాయంత్రము 5-30 లకు కార్పొరేషన్ స్టేడియంలో పౌరసన్మానము జరుగుతుంది.

మే 27 తేదీన సాయంత్రము రాష్ట్రపతి ఆంధ్ర మహిళాసభ రజతోత్సవములను ప్రారంభిస్తారు. 26 వ తేదీన సాయంత్రము రాజభవన్‌లో సత్కార విందు రాత్రికి విందు జరుగుతుంది.

డాక్టర్ రాధాకృష్ణ 29 వ తేదీ ఉదయం 7 గంటలకు విమానములో ఢిల్లీకి బయలుదేరుతారు.

లావోస్‌కు అమెరికా దళాలు వెళ్లవు

వాషింగ్టన్ హామీపై సోవన్నా వివరణ

రంగూన్, మే 20: ఉత్తర లావోస్‌లో పథెట్ లావో సైన్యాల నిర్బంధిత పిమ్మట థాయ్‌లాండ్‌లో దిగిన తమ సైన్యాలు లావోస్‌కు పంపబడవని అమెరికా ప్రభుత్వం హామీ యిచ్చినట్లు లావోస్ తటస్థ విధానవర్గ నాయకుడు సోవన్నాఫామా రాకమారుడు నేడిక్కడ ఒక గోష్ఠిలో పేర్కొన్నారు.

లావోస్‌కు తాను తిరిగి వెళ్ళగానే ముంగు రాజగారిని దర్శించి దేశపరిస్థితిపై పరిశీలనలు జరుపగలనని తెలియజేశారు.

బ్రిటన్ వైఖరి

మొన్న లండన్‌లో విదేశాంగమంత్రి లార్డ్ హోమ్‌తో జరిపిన చర్చలు గురించి ఆయన ప్రస్తావించి అమెరికా బ్రిటన్ థాయ్‌లాండ్‌కు తమ సైన్యాలను తరలించవనే తాను అభిప్రాయపడుతున్నాను అని తెలియజేశారు.

ఉథాంట్‌కు పుత్రవియోగం

రంగూన్, మే 21: విశ్వరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ బస్సుప్రమాదానికి లోనై మాంటోంలో ఇతనికి 21 ఏండ్లు.

ఈ దుర్ఘటనకు బస్‌లో ఎక్కడికో వెడుతున్నాడట. ఒకచోట బస్సు మలుపుతిరుగుతుండగా ఇతడుకూర్చున్న చోటునుంచి తూలి బస్సులోనుంచి క్రిందపడిపోయాడట. తలకు బలమైన గాయాలయాయి. వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్ళగా డాక్టర్ అపరేషన్ అవసరమని చెప్పారట. అందుకుపన్నాహం జరుగుతూండగానే కుర్రవాడు మరణించాడు. తల్లిదండ్రి న్యూయార్కులో వున్నారు.

ప్రసిద్ధ యాత్రాస్థలాలపై ప్రచారం అవసరం

వరంగల్ సమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ నరసింహారావు సలహా

వరంగల్, మే 21: ఎక్కువమంది యాత్రికులను ఆకర్షించేదృష్ట్యా రాష్ట్రంలోని ప్రసిద్ధ యాత్రాస్థలాలనుగూర్చి తీవ్రప్రచారము చేయడము అవసరమని సమాచార వ్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న యిక్కడ చెప్పారు.

ఇక్కడ జిల్లా సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీ నరసింహారావు యింకా యిలా అన్నారు:

"పర్యాటకాత్మకమైన, ప్రస్తుతము అభివృద్ధిచెందుతున్న వరంగల్ పట్టణము యాత్రాకేంద్రంగా సర్వవిధాలా తగివున్నది.

సమాచారకేంద్రము యాత్రాస్థలాలగూర్చి ప్రచారంచేస్తూ సమాచారాన్ని అందజేస్తుంటే, యాత్రీకులకు సరసమైనరేట్లకు మంచిరవాణా, నివాస, ఆహార సౌకర్యాలు కల్పించడము జిల్లా పరిషత్తు, పురపాలకసంఘాల బాధ్యతి. గత వైభవాన్ని మాత్రమే చాటే పురావస్తు ప్రదర్శనశాలగా సమాచారకేంద్రము వుండరాదు; ఆధునికంగా వుంటూ, వివిధరంగాలలో నేటి అభివృద్ధిని కండ్లకు కట్టేట్లు మారేదిగా వుండాలి.

ప్రతిజిల్లాపై వార్తాచిత్రాలను తీయుటకు, ఆకర్షణీయమైన కరపత్రాలను (ఫోల్డర్స్) అచ్చువేయుటకు ఒక ప్రతిపాదనచేయబడినది. ఒక్కొక్క వార్తాచిత్రానికి రు 20 వేలు ఖర్చవుతుంది. జిల్లా పరిషద్‌లు, పంచాయతీ సమితులు ఖర్చును పంచుకునే పక్షంలో ఈ ప్రతిపాదన అమలు జరుపబడుతుంది."

సమాచారశాఖ డైరెక్టరు శ్రీనివేంద్ర బూర్ అధికారులకు ప్యాగతం తెల్పారు.

కామరాజ్‌నగర్ తెలుగు పాఠశాల

మద్రాస్, మే 21: కామరాజ్ నగర్ (అడయార్)లోని తెలుగువారు 19 వ తేదీన సమావేశమై కామరాజ్‌నగర్‌లో తెలుగు ప్రాథమిక పాఠశాలను స్థాపించాలని తీర్మానించారు. ఈ క్రింది కార్యవర్గమును ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు: శ్రీ బి. జె. విశ్వనాథం; కార్యదర్శి: శ్రీ యం. వి. సుబ్బయ్య, కరెస్పాండెంటు: శ్రీ వి. జెస్సీ, కోశాధికారి: శ్రీ జి. వాడపల్లి, సభ్యులు: శ్రీయుతులు పెంచలయ్య, పి. చెంగల్వరాయన్, ఎ. బిరన్న, వి. జి. పాల్, బి. శంకరయ్య, యం. రామ్యయల్, పి. మారిబాబు, యం. సుబ్బన్న.

ఈ నెల మొదటి వారంలో కిరసనూరులో జరిగిన ప్రాంతీయ నాటక, సంగీత గోష్ఠి సందర్భంలో తీసిన చిత్రం. దీనికి ప్రారంభోత్సవం చేసిన పంచాయతీ రాజ్యం డిప్యూటీ కమిషనరు శ్రీ కె. వి. నటరాజన్ (కుడివైపు కూర్చున్నవారు), అధ్యక్షత వహించిన సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. సూర్యనారాయణరాజుగారిని, జిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తిని దీనిలో చూడవచ్చు.

విద్యుత్ ప్రాజెక్టులకు విదేశీద్రవ్య సౌలభ్యం

ప్రభుత్వం బాగా కృషిచేసిందని లోక్‌సభలో శ్రీ అలగేశన్

న్యూఢిల్లీ, మే 21: తృతీయ ప్రణాళికలోని విద్యుత్ ప్రాజెక్టుల అమలుకు అవసరమైన విదేశీద్రవ్యాన్ని సమకూర్చుకోవడంలో ప్రభుత్వము బాగాకృషిచేసిందని ఇరిగేషన్, విద్యుత్ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఇటీవల జరిపిన పథకాలు తృతీయ ప్రణాళికలోని విద్యుత్ ప్రాజెక్టులన్నీ అమలు జరుపబడి వప్పటికికూడా 6 లక్షల కిలోవాట్ల విద్యుత్ కొరత వుంటుందని, ఇందుకు కారణము మన విద్యుత్ అవసరము అసాధారణంగా పెరుగుతూండటమేనని శ్రీ అలగేశన్ హెచ్చరించారు.

ఇరిగేషన్, విద్యుత్ మంత్రిత్వశాఖ పద్దుల గ్రాంటుపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ అలగేశన్ యింకా యిలా చెప్పారు:

"ప్రాజెక్టుల అమలు [illegible] విదేశీద్రవ్యము రు 881 కోట్లు. ఇంతవరకు ప్రభుత్వము రు 280 కోట్లు సమకూర్చుకోగల్గింది. ప్రణాళిక మొదటి ఏడాదిలో రు 110 కోట్లు, రెండో ఏడాదిలో రు 170 కోట్లు విదేశీ ద్రవ్యాన్ని విద్యుత్ ప్రాజెక్టులకు కేటాయించింది. ఇంకా రు 50 కోట్లు మాత్రమే విదేశీ ద్రవ్యాన్ని సమకూర్చుకోవలసి వున్నది. కాని దేశంలోవున్న విద్యుత్ కొరతదృష్ట్యా మనము దీని తీరుతో సంతృప్తి పడి వుండజాలము. తృతీయ ప్రణాళికలో లక్ష్యించిన 70 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించుటకు మనము మరికొంత విదేశీద్రవ్యాన్ని సమకూర్చుకోవలసివుంది."

సదిమండలుల ఏర్పాటు

"విద్యుత్, నీటిపారుదల వసతుల కోసం నదీలోయ అభివృద్ధి చేయబడాలంటే, నదీలోయ సమస్యలన్నిటినీ చూడాల్సి వుంటుంది. రాష్ట్ర సరిహద్దులు పవిత్రమైనవని మన అభిప్రాయాలెత్తే, మనము పూర్తిగా విఫలులు మవుతాము. నదీలోయ అంతటి అభివృద్ధిదృష్ట్యా, దేశములోని వివిధ నదీలోయలకు నదీమండలులను కేంద్రం ఏర్పాటుచేయుటకు ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించే నదీమండలులు ఏర్పాటు చేయబడుతవి. మహానది, తపతి, కృష్ణ, గోదావరి, పట్లేజ్, బియాస్ నదులకు (బోర్డులు) మండలులను ఏర్పాటుచేసే విషయమై ఆయారాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రము ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు అంగీకారాన్ని తెల్పాయి."

"నిర్మాణము పగైరా విషయాలలో ఏమి చేయాలో రాష్ట్రప్రభుత్వాలకు నదీమండలులు సలహా యిస్తవి. కొన్నిటి విషయంలో మండలులే నేరుగా నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తవి."

ఈవరకే కల్పించిన ఇరిగేషన్ వసతులు పూర్తిగా వినియోగించుకోబడటములేదన్న ఆరోపణనుగూర్చి మాట్లాడుతూ శ్రీ అలగేశన్ యిలా అన్నారు:

"నీటిపారుదలవసతులు ఏర్పరచటానికి వాటి వుపయోగానికిమధ్య కొంతవ్యవధి తప్పక పడుతుంది. ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకునేందుకు పేదలు పడుతుంది అనుభవపూర్వకంగా తెలిసినవిషయము. ఇంతకు తిక్కువ కాలములోనే ప్రాముఖ్యమైనంత త్వరలోనే ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోగలిగేట్టు చేయుటకు ప్రభుత్వము తగ్గులు తీసుకుంటుంది. నీటిపారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకునేందుకు ఇంకా చాలా కాలము పడుతుంది.

తృతీయ ప్రణాళికాంతానికి జిల్లాలో 290 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యంవుంటుంది. పెద్దపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులమీద నే ప్రభుత్వము దృష్టిని కేంద్రీకరిస్తున్నదని వాదించడము సరికాదు. ఇంతవరకు అమలు జరిపిన 641 ఇరిగేషన్ ప్రాజెక్టులో 475 మధ్యరకం ప్రాజెక్టులు; 65 మాత్రమే పెద్దప్రాజెక్టులు రు 5 కోట్లకంటే ఎక్కువ ఖర్చు అయ్యేవి. పెద్ద ప్రాజెక్టులక్రిందకు వస్తవి. రు 10 లక్షలు రు 5 కోట్లకుమధ్య ఖర్చయ్యేవి మధ్యరకం ప్రాజెక్టులు. మూడోప్రణాళికలో రు 160 కోట్లు మధ్యరకం ప్రాజెక్టులకు కేటాయించబడినవి. అన్ని ప్రాంతాలకు ప్రయోజనము జేట్లు చూడటానికి దేశమంతటా మధ్యరకం ప్రాజెక్టులు అమలు జరుపబడుతున్నవి.

కేంద్ర జలవిద్యుత్ సంఘము పని చేసేవిధానాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. పి. మాథుర్ నిమర్శించారు. అందుపై సమాధానమిస్తూ, కేంద్రజల విద్యుత్ సంఘం సభ్యులను ఎన్నికచేసే నది యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అని, ఆ సంఘం సభ్యులసంఖ్యను త్వరలో 4 నుండి 6 కు పెంచడానికి ప్రతిపాదించబడినదని మంత్రి శ్రీ ఇబ్రహీం చెప్పారు. రాష్ట్రప్రభుత్వాలు అవసరమైన సమాచారాన్ని అందజెయ్యనందున గుల్లాతీసంఘం నివేదికను సమర్పించడములో ఆలస్యం జరుగుతున్నదని, జూలై ఆఖరుకు నివేదిక సమర్పించబడుతుందని భావించబడుతోందని చెప్పారు.

గుల్లాతీ సంఘంపై అందోళన జరుపవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, గుల్లాతీ సంఘం కృష్ణా గోదావరి నదులలోని నీటి సప్లయి ఎంతో తెలుసుకునేందుకు ఏర్పాటుచేయబడిందని, ఆ సంఘం నివేదిక సమర్పించాకనే రాజకీయపైన్నరూపాయలు బహుమతి లభిస్తుంది.

క్రమక్రమంగా హెచ్చుతున్న ఇనుప ఖనిజం ఎగుమతులు

కలకత్తా, మే 21: గత మూడు సంవత్సరాలలోను ఇనుపఖనిజం ఎగుమతులు క్రమక్రమంగా హెచ్చుతున్నట్లు యిక్కడ జారీచేయబడిన అధికార ప్రకటనవలన తెలుస్తున్నది.

1931 లో రు 17 కోట్ల 99 లక్షల విలువగల 3337 వేల మెట్రిక్ టన్నుల ఇనుపఖనిజం ఎగుమతి అయింది. 1950 లో రు 1622 లక్షల విలువగల 3821 వేల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం మాత్రమే ఎగుమతి అయింది. ఆ క్రితం సంవత్సరం 2481 వేల మెట్రిక్ టన్నుల ఖనిజం ఎగుమతి అయింది. దీని విలువ రు 1277 లక్షలు.

నెవెలీవద్ద ప్రథమ విద్యుత్ కేంద్రం

జూన్‌లో రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

మద్రాస్, మే 21: రాష్ట్రపతి వచ్చే జూన్‌లో నెవెలీలోని మొదటి విద్యుత్ వుత్పత్తి కేంద్రములో విద్యుత్ వుత్పత్తికి ప్రారంభోత్సవము జరుపుతారు.

నెవెలీనుండి తిరిగివచ్చిన అవంతిరము కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ కేంద్రములో వుత్పత్తి గత అక్టోబరులో నే ప్రారంభమవవలసి వుండెను. కాని కొన్ని యంత్రపరికరాలు రావడము ఆలస్యమైనందుకు కార్యక్రమం తిప్పివేయబడినది.

"తత్ఫలితముగా ఇతర వుత్పత్తి కేంద్రాల ఏర్పాటు కూడా మారుతున్నదని" శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మొదటిదశలో అయిదు వుత్పత్తి యంత్రాలను అమరుస్తున్నారని, ఒక్కొక్కటి ఏర్పడుటకు వాలుగాగు నెలలు పట్టవచ్చు వుండగలదని చెప్పారు. ఒక్కొక్క కేంద్రము కిక్ 50 మెగావాట్లు వుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

"రెండవదశలో 50 మెగావాట్లు కిక్ గల కేంద్రము ఒకటి 100 మెగావాట్ల కేంద్రమొకటి ఏర్పడుతాయి మూడవదశలో 50 మెగావాట్ల కేంద్రం ఏర్పడుతుందిగాని ఇది రష్యా నుండి యంత్రాల లభ్యముమీద ఆధారపడి వుంటుంది." అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఎరువుల కర్మాగారం

ఇప్పుడు మ్యూరోరత్తి దగ్గర 1964 లో ఎరువుల వుత్పత్తి ప్రారంభమవుతుంది" అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఈ కర్మాగారంలో 70 వేల టన్నుల సత్రజని తయారు అవుతుంది.

ఇక బ్రికెటింగ్ కర్మాగారమునకు భవని నిర్మాణము జరుగుతోంది. ఇందుకు కావలసిన కొన్ని యంత్రాలుగూడా వచ్చాయని చెప్పారు.

ఇంతవరకు నెవెలీలో ప్రాజెక్టుక్రింద 76 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు తెలియజేశారు.

"ఉక్కు, ఇనుము కర్మాగారాల గురించిన ప్రాథమికనివేదికలు అందినట్లు" కేంద్రమంత్రి చెప్పారు.

"విస్తృత పరిశీలనా నివేదికలు జూన్, జూలై నెలల్లో అందగలవని.

అప్పుడు ప్రభుత్వము, ఎక్కడ ఎప్పుడు ఎలాంటి కర్మాగారం ఏర్పాటు చేయాలో నిర్ణయించగలదని" శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఉక్కు కర్మాగారం లిగ్నైట్ వున్నచోటగాని, ఇనుము దొరికేచోటగాని ఏర్పడుతుందని అంటే నెవెలీలోగాని, సేలంలోగాని ఏర్పడవచ్చని చెప్పారు. ఏమైనా తృతీయప్రణాళికా కాలంలో ఉక్కు కర్మాగారం ఏర్పడి తీరుతుందని అన్నారు.

పోర్చుగీస్ విధ్వంస చర్యలవల్ల గోవాలో రు 67 లక్షల ఆస్తినష్టం

లోక్‌సభలో దినేష్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 21: గోవా భారత యూనియన్‌లో విలీనం కావటానికి ముందు గోవాలోని పోర్చుగీస్ సైనికులు జరిపిన విధ్వంస కార్యకలాపాలవల్ల కల్గిన నష్టం రు 66.71 లక్షలని నేడు లోక్‌సభలో కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ దినేష్ సింగ్ వెల్లడిచేశారు.

మార్మగోవా నౌకాశ్రయాని కెట్టి నష్టం సంభవించలేదని వారు తెల్పారు.

గోవాలోని పునర్నిర్మాణ కార్యక్రమ వివరాలను వెల్లడిచేస్తూ వారు కంబేపార్ వంతెననిర్మాణం ముగిసిందనీ రహదారి తెరువబడిందని తెల్పారు.

పెద్ద ఇతర వంతెనలపై జరుగుతున్న పునర్నిర్మాణ కృషి రహదారుల్లో పూర్తవుతుందని భావిస్తున్నారు.

గోవాలోని కొన్నిరోడ్లను విశాలంచేసి గట్టిపరిచే కార్యక్రమం, పాంజిమ్ కర్తాలీంలపద్ద కొత్త వంతెనల నిర్మాణంగూర్చి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సింగ్ తెల్పారు.

పోర్చుగీసువారు గోవాలో వదిలి వెళ్ళిన ప్రేలనిబాంబుల విషయపై ఒకరు ప్రశ్నించగా వారు ఇంజనీరు బాంబులు ప్రేలటం సంభవించిన ప్రాంతాలకు తీక్షణంపెట్టి చేతికి చిక్కిన బాంబులన్నింటినీ తొలగించి వేశారని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఉత్తమ పంచాయతీ

పాలెం గ్రామానికి రు 5 వేలు బహుమానం

హైదరాబాద్, మే 21: బిజనపల్లి పంచాయతీ సమితిలోని పాలెం గ్రామ పంచాయతీని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉత్తమ పంచాయతీగా నిర్ణయించారు. ఈ పంచాయతీకి రు 5 వేల రూపాయలు బహుమతి లభిస్తుంది.

శిశు అపహరణ

నెల్లూరు ఆస్పత్రిలో కోతి చేష్ట!

నెల్లూరు, మే 20: స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వున్న ఎనిమిది నెలల పసిబిడ్డను కోతి ఎత్తుకొని పోతూవుండగా ఆ బిడ్డ తల్లి కేకలు విని వచ్చిన నర్సు కోతి చేతుల్లో నుండి బిడ్డను రక్షించి తల్లికి అప్పగించింది. బిడ్డకు ఈ సంఘటనవల్లో ఎలాంటి ప్రమాదము సంభవించలేదు. ఈ బిడ్డది ఆత్మకూరు తాలూకా మహమ్మదాపురం అని తెలిసింది.

మద్రాస్ నుండి విద్యుత్ సరఫరా

వెంకట్రామన్‌కు త్వరలో స్వాధీనం

వలసిందిగా మద్రాస్ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోరదలచింది.

ఈ విషయం రెండు నెలల క్రిందట ఉద్యోగుల స్థాయిలో చేయబడిందని అధికార ప్రతినిధి ఒకరు నిడిక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఈ సందర్భములో ఆంధ్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి ప్రధాన ఇంజినీరు, మద్రాసు ప్రభుత్వ ఇంజినీరుతో వ్యవహరిస్తున్నారు.

ఇప్పుడు మంత్రుల స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి త్వరలోనే మద్రాస్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వెంకట్రామన్‌కు చిత్తూరులో ఏదో ఒక మూలనుండి 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా కోరుతూ వ్రాయగలరని తెలుస్తున్నది.

సంగడి గుంటలో అగ్నిప్రమాదం

194 కుటుంబాలకు నిరాశ్రయం

హైదరాబాద్, మే 21: ఇటీవల గుంటూరు, సంగడిగుంటలో సంభవించిన అగ్నిప్రమాదములో 60 ఇళ్ళు దగ్ధమై 194 కుటుంబాలు నిరాశ్రయమైనాయి.

అగ్నిమాపకశకటమువారు వెంటనే వచ్చి నాలుగుగంటలు శ్రమపడి మంటలను అదుపులోకి తెచ్చారు.

గుంటూరుకు నాలుగుమైళ్ళలోని తక్కెళ్ళపాడులో రెండు ఇళ్ళు, గడ్డివాములు తగులబడ్డాయి.

మెక్సికోలో భూకంపం

నలుగురి మృతి: 36 గురికి గాయాలు

మెక్సికోనగరం, మే 21: నిన్న యిక్కడ సంభవించిన భూకంపంలో నలుగురు మరణించినట్లు పేడిక్కడికి అందిన పత్రికావార్తలనుబట్టి తెలుస్తున్నది. ఈ భూకంపం మెక్సికోలోని ఏడురాష్ట్రాలను ఊపివేసింది.

ఈ భూకంపానికి మెక్సికోనగరంలో ఐదుగురు మరణించటము, 20 మంది స్వల్పంగా గాయపడటము జరిగింది. ఒకపుల్కాలో మరో వ్యక్తి మరణించాడు. 16 గురు గాయపడ్డారు.

ఒకడుగు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పరాజయాలు

ఆంతరంగిక విభేదాలే ప్రధాన కారణమని శ్రీ బూర్గుల సూచన

అధిష్ఠానవర్గానికి 10 రోజుల్లో నివేదిక

భోపాల్, మే 20: క్రిందటి సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పరాజయం పొందటానికి గల కారణాలను గురించి దర్యాప్తు జరుపవలసిందిగా అఖిలభారత కాంగ్రెస్ సంఘంచే నియమింపబడ్డ శ్రీ బూర్గుల రామకృష్ణరావు నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, సంస్థకు సంబంధించిన వ్యవస్థాత్మక సమస్యలు, కాంగ్రెస్ సంస్థలోని ఆంతరంగిక విభేదాలు క్రిందటి ఎన్నికల్లో పార్టీపై గట్టి దెబ్బతీశాయని తెలియజేశారు.

డా. రామకృష్ణరావు, దాదాపు 185 మంది కాంగ్రెస్ వాదులతో గోష్ఠి జరిపారు. వీరిలో రాష్ట్రమంత్రులు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు గూడా ఉన్నారు. పార్టీలోని విభేదాలను వ్యక్తిపరమైన సమస్యలను ఆయన యివ్వడం బాగా ఆవశ్యకమని చేసుకున్నారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పరాజయాలను గురించి తన అభిప్రాయాలను రూపొందించుకుంటున్నారు, పరిస్థితి నియమపత్తుగా పరిశీలించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో ఉభయ కర్తలకు చెందిన వ్యక్తులనుంచి లిఖితపూర్వకమైన అనేక విజ్ఞప్తులనూడా తమకు అందినవి ఉన్నాయన్నారు.

తన నివేదికను పది రోజుల్లో సమర్పించగలనని భావిస్తున్నట్లు డా. రామకృష్ణరావు తెలియజేశారు. తన నివేదికను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి సమర్పించేవరకు యీ దర్యాప్తును గురించి ఏ విషయమూ చెప్పనన్నారు.

మనతరంలో మహావ్యక్తి

నెహ్రూకు సింగపూర్ ప్రధాని జోహార్లు

సింగపూర్, మే 20: ఇటీవల భారతదేశాన్ని సందర్శించిన సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్‌యూ, ప్రధాని శ్రీ నెహ్రూ యీ తరంలోని ఒక మహావ్యక్తియని ప్రశంసించారు. "ఆయన నాయకత్వం ఉన్నది కనుకనే భారతదేశంలో విస్తృతకాలైన మార్పులు భావులు వున్నప్పటికీ, సమస్థితిగా వుంటున్నదని" ఆయన మెచ్చుకున్నారు.

బ్రిటిషు ప్రసారసంస్థవారు రికార్డు చేసి ప్రసారంచేసిన ఆయన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"ఇంకా ముఖ్యం ఏమిటంటే ఆసియా పారిశ్రామికంగా పురోగమిస్తున్నది. సూయెజ్ కాలువలో పెద్ద పెద్ద జల విద్యుత్ పథకాలు ఆవిష్కృతమయినాయి."

శ్రీ నెహ్రూకు మలేషియా గురించి బాగా తెలుసునని, మనకు మలయా చక్రవర్తి, భారతదేశం బట్టి వస్తుంది, భారతదేశం మలేషియా పథకానికి, అప్పటి ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ద్వారా తన ఆశీస్సులు నిచ్చిందనీ శ్రీ లీ చెప్పారు.

"మలయా ఫెడరేషను ఆవిర్భావానికి శ్రీ నెహ్రూ గురించారు. మలయా, సింగపూర్, బోర్నియోలు మూడు సమాఖ్యగా ఏర్పడి ఆర్థిక రాజకీయ సౌకర్యాలతో మరింత సుఖప్రదం కావాలని ఆయన అభిలషించారని శ్రీ లీ పేర్కొన్నారు.

న్యూఢిల్లీలో ఆశోక్ హోటలులో జరిగిన సమావేశంలో ఆటాన్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పోనేపట్) వారు పదవ వార్షికోత్సవం జరుపుకున్నారు. కేంద్రమంత్రులు, పెక్కుమంది పెద్దలు హాజరైన ఈ సమావేశపు ఫొటో ఇది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ భీష్మదేవ్ దాస్ కపూర్ లు ముచ్చటించుకొనడం దీనిలో చూడవచ్చు.

తక్షణస్థాయి కాంగ్రెసు సంఘాల సంస్కరణ

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు అఖిలభారత కాంగ్రెస్ సంఘం లేఖ

న్యూఢిల్లీ, మే 20:

క్రింది స్థాయిలోని కాంగ్రెస్ సంఘాలను సంస్కరించాల్సిన అగత్యాన్నిగురించి ఆలోచించవలసిందని అఖిలభారత కాంగ్రెస్ సంఘం నేడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను కోరింది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాటిల్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు పంపిన సర్క్యులర్‌లో 'గ్రామాల స్థాయిలో కాంగ్రెస్ సంఘాలు ఏర్పాటు చేయాలనీ మండల సంఘాలు పంచాయితీ సమితుల స్థాయిలో పని చేయాలనీ ఒక సూచన సూచన అందింది. ఇంకా అనేక సూచనలు అందాయి. ఇవి పరిశీలించదగినవని' అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇప్పటున్నట్లే ఉండాలా లేక పార్లమెంటరీ పార్టీగా పరివర్తన చెందాలా అన్న ప్రశ్న ఒకటుంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ కార్యక్రమానికే అత్యంత ప్రాధాన్యతనియిచ్చినా ప్రస్తుతం నిర్మాణాత్మక కార్యక్రమ విభాగం యిలాగే ఉంటుందనీ, విద్యా ప్రబోధకమైన వివిధ కార్యక్రమాలను, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తుంటుందనీ మరుచి పోరాదు' అని ఈ లేఖ హెచ్చరించింది.

సంస్థలోని క్రమశిక్షణా రాహిత్యాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించాలని ఈ లేఖ సూచించింది. ఇటీవలి సాధారణ ఎన్నికలలో కొందరు కాంగ్రెస్ వాదులు బహిరంగంగానూ పరోక్షంగానూ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి నిర్భయంగా పూనుకోవటం విషయం ప్రస్తావించి 'ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్త పరిశీలించి 7 రోజు సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించింది. ఈ క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టటానికి సంఘం కొన్ని చర్యలు తీసుకుంటుంది. కొన్ని ప్రధాన సమస్యలనుగురించి ఆ సంఘం దర్యాప్తు చేస్తుంది. కాని ప్రధాన సమస్య ఇంకా అలాగే ఉంటుంది. దానిని అఖిలభారత స్థాయిలో గూ, రాష్ట్రప్రతిపత్తి స్థాయిలలో గూ మనం దీని నెదుర్కోవలసి ఉంటుంది' అని ఈ లేఖ విశదంచేసింది.

ఏ కొద్దిమందనో శిక్షించినంత మాత్రాన ఎలాగో శిక్షించటం జరుగుతుందనుకోండి-ఫలితం ఉండదనీ, సంస్థ ఎడల ఇంకా నిరాదరణ కలిగించటానికి గల కారణాలను అన్వేషించి తొలగించటమే మార్గమనీ ఈ లేఖ విశదీకరించింది.

ఇటీవలి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసూ కాంగ్రెస్ విధానాలూ స్పష్టంగా అనుకూలమైన నిర్ణయం ఇచ్చారనీ, అయితే ఎన్నికలలో గెలిచి పరిస్థితి ఎలా పరిపోదనీ, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి కొన్ని బాధ్యతలు ఉన్నాయనీ, ఆ బాధ్యతలను తృప్తికరంగా నిర్వహించటానికి అప్రమత్తత, నవ్యాలోచనా అవసరమనీ ఈ లేఖ వివరించింది.

కాంగ్రెస్ సంస్థ నిర్వహించదగిన ప్రత్యేకపాత్ర ఒకటుందనీ ఈ లేఖ హెచ్చరించింది.

ప్రజాస్వామ్యం కుదురుగా ఎంతో పేలు చేస్తుందని అన్ని వర్గాల వారూ అతిగా ఆశిస్తారనీ, అందువల్ల మన కృషిలో ప్రతి వైఫల్యమూ ప్రజలలో కొంత నిరాశాభావాన్ని కలిగిస్తుందనీ, అందువల్ల ఈ విషయంలో చాల జాగ్రత్తగా ఉండాలనీ ఈ లేఖ విస్తున్న కష్టాల వివరించి, వెల్లమనుతగినదాన్ని చేయడాన్ని సమగ్రపరిశీలనగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు.

(స్వ. వి.)

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలి

జాతీయ కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షుని విజ్ఞప్తి

పనాజీ (గోవా), మే 20: గోవా మహారాష్ట్రలో అంతర్భాగమనీ, ఎంతత్వరగా గోవాను మహారాష్ట్రలో విలీనంచేస్తే గోవా భవిష్యత్తుకు అంతమంచిదనీ శ్రీ యం. ఎం. ఆల్మీడా నిన్న గోవా జాతీయ కాంగ్రెస్ రజతమహాసభలో అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ఈ మహాసభలో గోవా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని అనేకమంది పోరాటవీరులు లిస్బన్ అంగోలాలోని పోర్చుగీసు కారాగృహాలలో దీర్ఘకాల కారాగృహం శిక్షల ననుభవించి భారతదేశానికి తిరిగివచ్చిన శ్రీ నీలకాంత్ కథపూర్‌కరీ, శ్రీ లక్ష్మీకాంత్ భెంబ్రే శ్రీ పాండ్ కర్ లు హాజరై వీరిలో ఉన్నారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిలక్ గోవనుల పోరాట దేశభక్తిని ముక్తకంఠాన పొగిడిందన్నారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆల్మీడా మహారాష్ట్ర కొంకణ వివాదాన్ని ప్రస్తావించి ఈ వివాదం గోవా భవిష్యత్తుకే మంచిది కాదన్నారు. గోవా మహారాష్ట్రలోని అంతర్భాగం కాబట్టి గోవనులు విధిగా మరాఠీభాష నేర్చుకోవాలన్నారు.

గోవాలోని గవర్నరు యజమానులు కార్మికులను పీడించకుండా వంటనే కార్మిక సవరణలు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

గోవాలో సైనిక పరిపాలన సమాప్తి

పాంజిమ్, మే 20: జూన్ మొదటి వారంలో గోవాలో సైనిక పాలన సమాప్తమై పౌరుల పరిపాలన ఆరంభం కాగలదని నిన్న యిక్కడ తెలియవచ్చింది.

గోవా సైనికగవర్నర్ శ్రీ కె. పి. కాండెత్ జూన్ 8 వ తేదీన అంబాలాకు బయలుదేరవలసి ఉంది. ప్రస్తుతం కేంద్ర గృహ, నిర్మాణాలశాఖ కార్యదర్శి శ్రీ టి. శివశంకర్ ఆయనవాడు లెఫ్టినెంట్ గవర్నరుగా పదవీస్వీకారం చేస్తారు. ఆ రాజే శ్రీ వి. కె. పణ్యాల్ గోవాప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరిస్తారు.

శ్రీ కాండెత్ ఈ వారంలో రెండు రోజులపాటు డయ్యూ, డామన్‌లలో పర్యటిస్తారు.

విద్యార్థులకు వడ్డీ లేకుండా ఋణాలు

మద్రాసు ప్రభుత్వ పథకము

మద్రాసు, మే 18: మెట్రిక్ అవంతరపు తరగతులు, వృత్తి సాంకేతిక విద్యా తరగతులలో చదివే విద్యార్థులకు వడ్డీ లేకుండా ఋణాలు ఇచ్చే పథకమును మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే యీ తరగతుల వ్యవధి సంవత్సరానికి మించివుండాలి.

1962-63 విద్యా సంవత్సరం నుండి అమలులోకి రానున్న ఈ పథకము ప్రస్తుతానికి కాస్తగ్రేడెడ్ ఉద్యోగుల పిల్లలకు, ప్రాథమిక సెకండరీ విద్యాలయ ఉపాధ్యాయుల పిల్లలకు పరిమితంగా వుంటుంది.

ఈ పథకము క్రింద పోషకుల ఆదాయము, ప్రత్యేకఖర్చులు పాఠ్యపుస్తకాల నిమిత్తము మొత్తము కోర్పుకు యం. బి. బి. ఎస్‌కు రు 1500 లు, ఇతర డిగ్రీతరగతులకు రు 1000 లు, డిప్లమా తరగతులకు 500 లు ఇవ్వగలరు. ఇదిగాక విద్యార్థులు గాను పంపత్సరానికి పదిశాతం వడ్డీ రు 50 ల చొప్పున ఇస్తారు. ఈ పథకము ఆయాశాఖాధికారులద్వారా అమలుజరుగుతుంది. ఈ ఋణము కోరదలచినవారు ఉద్యోగులైతే శాఖాధిపతి, ఉపాధ్యాయులైతే డి. ఇ. ఒ పర్టిఫికేట్ తో దరఖాస్తులను ప్రిన్సిపాలుకు పంపుకోవాలి.

జబల్‌పూర్, మే 20: రెండు రోజులుగా పమ్మెచేస్తున్న మున్సిపాలిటీ వూడ్చువారిని పట్టి చేటీడియం పమ్మె విరమించారు. తీరాలు పెంచాలన్న వారి కోర్కె విషయమై రెండుమాసాలలోగా విచారణం తీసుకోబడుతుందని కార్పొరేషన్ సంప్రతింపుల సంఘం హామీయిచ్చిన దరిమిలా ఈ వ్యవహారాన్ని పమ్మె విరమించారు.

ప్రదీప్ రేవు అభివృద్ధి పని

జాతీయ నిర్మాణ సంస్థకు కంట్రాక్టు

మద్రాసు, మే 20: ఒరిస్సాలోని ప్రదీప్ రేవు అభివృద్ధిపని కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని జాతీయ భవన నిర్మాణసంస్థకు అప్పజెప్పబడుతుందని తెలిసింది.

ఈ రేవు అభివృద్ధిపని బ్యాక్‌లాగ్ పూర్తిపరిచే పై జరుగుతుంది. ఇందుకు గాను రు. 15 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

ఈ విషయమై జాతీయ భవననిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. ఎస్. కృష్ణస్వామి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్‌తో వివరంగా చర్చించారని, ప్రదీప్ రేవు అభివృద్ధి పథకం అమలుకు పైపంక్తి ప్రభుత్వంతో కంటాక్టు కుదుర్చుకోవటమే తరువాయి అని తెలుస్తోంది.

సహకార సంఘాలు పనిచేస్తున్న తీరు

లోక్‌సభలో సూచన

న్యూఢిల్లీ, మే 19: గ్రామాభివృద్ధి పథకాలు అమలుచేసేటప్పుడు అధికారి జోక్యాన్ని తగ్గించి, సహకారతత్వము మరియు గ్రామ్య మయేట్లుచేసి, గ్రామప్రజలకు తమ అవసరాలన్నీ యివ్వాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు సూచించారు.

సమాజ వికాస అభివృద్ధి శాఖకు గ్రాంటులు మంజూరుచేసే పద్ధతులపై చర్చ జరిగింది. జనసంఘ సభ్యుడు శ్రీ వాజపేయి లమర్కిడింగ్ సమాజాభివృద్ధి శాఖ కార్యకలాపాలు ఈ విధంగానే సాగుతూంటే, కొంతకాలానికి దేశంలో 'విప్లవం' రాకతప్పదని చెప్పారు.

శ్రీ పాండే చర్చను ప్రారంభిస్తూ సహకార సంఘాలలో పలుకుబడిగల వ్యక్తుల ఆధిపత్యం ఎక్కువగా వుంటుందని, దీనికి అధికారుల అనవసర అజమాయిషీ తోడయి, అవినీతికార్యాలు పెచ్చుపెరిగి గ్రామప్రజలకు ఎటువంటి లాభమూ చేకూరదని చెప్పారు. కొవ్వు సహకారసంఘాలు పని చేస్తున్న తీరుపై పరిశీలించడానికి ఒక సంఘాన్ని వేయాలని, సహకార చట్టాలను సమన్వయం చేయాలని సూచించారు.

నగరంలో తిరిగే ఆర్. టి. సి. బస్సులమీద హెచ్చుపన్నులు

లైసెన్సులు, మార్కెట్ సంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20: నగరంలోని మార్గాలమీద పడుతున్న రోడ్డు రవాణా సంస్థ బస్సులమీద యిప్పుడు విధిస్తున్న పన్నులకు నగరపాలక సంఘం అధికారులు హెచ్చిస్తున్నట్లు తెలుస్తున్నది.

రెండంతస్తుల బస్సులకు (డబుల్ డెకర్ లు) ఏడాదికి రు 600, ఒక అంతస్తు బస్సులకు (సింగిల్ డెకర్లు) ఏడాదికి రు 800 చొప్పున పన్ను విధించాలని లైసెన్సులు, మార్కెట్ సంఘం కేడిక్కడ సమావేశమైనప్పుడు నిర్ణయించింది. ప్రస్తుతం రెండంతస్తుల బస్సులకు ఏడాదికి, రు 280, ఒక అంతస్తు బస్సులకు రు 175 పన్ను విధిస్తున్నారు.

దీనివల్ల నగరపాలక సంఘానికి ఎక్కువ ఆదాయం లాభమవుతుందని భావిస్తున్నారు.

బాలికకు చెరవిముక్తి

ప్రధాని నెహ్రూకు వ్రాసిపంపిన లేఖ ఫలితం

బాంగ్లూర్, మే 19: 1958 వంటిలో గూండాలచేతుల్లో చిక్కిపోయిన ఒకయువతి ఎట్టకేలకు ప్రధాని నెహ్రూకు తనబాడె తెలుపుతూ లేఖ వ్రాయగల్గింది. 1958 సం. లో ఆమెను కొన్నూరుమంది గూండాలు ఎత్తుకు పోయారు. ఆమె యిప్పుడు 20 సం. ల ప్రాయంలో వున్నది. ఈ గుండాలు ఆమెను రెండుసార్లు విక్రయించారు. కాని ఆమె ధైర్యంవహించింది, చివరకు ప్రధానికి తాను నిర్బంధింపబడివున్న గ్రామాన్నుంచి లేఖ రాసింది. అది శ్రీ నెహ్రూ, పంజాబ్ ముఖ్యమంత్రికి రాసినకు పంపారు. నిన్న ఆమె పంజాతించివ గ్రామంపై పోలీసులు దాడిచేసి ఆమెను రక్షించగలిగారు.

నిర్బంధంగా రెవిన్యూ బకాయిల వసూళ్లు

తెలంగాణా మహాసభ నిరసన: మంత్రివద్దకు రాయబారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 20: రెవిన్యూ బకాయిలు మొదలైనవాటిని నిర్బంధంగా వసూలు చేయటంద్వారా ఉత్పన్నమైన పరిస్థితిని ప్రభుత్వదృష్టికి తెస్తూ, తెలంగాణా మహాసభ కార్యవర్గం క్రిందటి శుక్రవారంనాడు అత్యవసరంగా సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి శ్రీ సులాం మహమ్మద్ ఖాన్ లోడీ అధ్యక్షత వహించారు.

తెలంగాణా ప్రాంతంలోని రైతులు ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డికి వివరించటానికి గాను ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని యింతకుముందు జరిగిన చర్చలలో మహాసభ నిర్ణయించింది.

చిన్న బ్యాంకుల ఖాతాదార్లకు ఎక్కువ వడ్డీ

బ్యాంకుల సంఘం ఆమోదం

బొంబాయి, మే 19: భారత బ్యాంకుల సంఘం ప్రధాన కార్యనిర్వాహక వర్గంవారు చిన్న బ్యాంకులవారు తమ డిపాజిట్టుదారులకు పెద్ద బ్యాంకుల వడ్డీ రేటుకంటే మరి కొంచెం ఎక్కువ యివ్వదల్చుకుంటే యివ్వవచ్చునని అంగీకరించారు.

ఐ కోట్లకు రు కోట్లకూ మధ్య డిపాజిట్లు మొత్తంగల బ్యాంకులకు ప్రకటనరకంటే 1/8 శాతం ఎక్కువ వడ్డీ రేటు వర్తింపజేస్తారు. 10 నుంచి 20 కోట్ల వరకూ డిపాజిట్ల మొత్తంగల బ్యాంకులకు 1/4 శాతం రేటు హెచ్చింపును అనుమతిస్తారు అని తెలుస్తోంది.



పరిశుభ్రంగా వుండుట అల్పాహారమా? ఆ. లైఫ్‌బాయ్ తో
అతి మందకవియం ... అక్కడోగాను, పర్యటకంగాను వుండుచు
కొనిగింది పోయి గొంపుకు ... మంటికోగం క్రిమిలాంటి
కాలిగుండుకు లైఫ్‌బాయ్‌వంటి పరిశీలేదు. చిన్న, లైఫ్‌బాయ్ వాడుట
వల్ల ... కుటుంబంలో అందరి శరీరం ఆరోగ్యవంతం
ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి L.30-XII TL

బస్సు & లారీ యజమానులారా!
మా ఫ్యాక్టరీలో తయారైన 5 ఇంచుల మైల్డ్ స్టీలు చిరుగంటలు మీ బస్సులకు అమర్చుకొనుటకు సూచిస్తున్నాము. మరియు ఫ్యాక్టరీలో ఇనుప జాక్ స్క్రూలు, సివరి హోల్డింగ్ స్టరింగు కాపీలు 24 గంటలలో సరఫరా చేయబడతవి. ఆధునిక యంత్ర పరికరములు నుపయోగించి పని వారలు దీనమతి చేసి కొనబడిన భాగముల భారీసాటు కలిగివున్నాయి. THE INDIAN ENGINEERING & TRADING CO., 26, Wallers Road, Madas-2.

ఉచితము
75 క్రికెట్ స్టార్డ్ కార్డ్స్ కొన్నవారికి ఒకటి ఉచితంగా ఒకటి అల్బం ఫ్రీ

ఎ. వి. ఫ్రూటీ ఆనందకరమైనవి, పుష్టికరమైనవి విన్నకొనుటకు
6 రుచులలో గలవు

పైనాపిల్
ఆరెంజ్
బెర్రీ
చాకో
పప్పు
రెమన్
అందరికీ అపరిమిత ఎందు
A.1. Fruittee ఎ ఒకటి ఫ్రూటీని ఎరుగు మూడండి
A.1. Fruittee ఎ ఒకటి ఫ్రూటీలోని
మీ అభిమాన బ్రాండ్ కార్డ్ కార్డ్స్ బొమ్మలు ఉన్నవి.
కలకత్తా కనపెక్షనరీ వర్క్స్
బొంబాయి-18

అశోకా శాండల్ పవుడర్
1. పేస్ పౌడరు 2. టాల్కం పౌడరు 3. ఆల్ పర్పస్ (family size) పౌడరు. వేవిలోకలుగు చమటగుల్లలు, పొక్కులు, మంటలు వగైరా సమస్త వేవిళ్ల బాధలకొరకు ప్రత్యేకముగా తయారైనవి. విటిఉపయోగమువల్ల వేవిళ్ల బాధలే వుండవు.
విజయా కెమికల్స్, మద్రాసు-7.

మకావోలోని భారతీయుల స్థితి

మకావో, మే 20: గోవాలో భారత్ తగ్య తీసుకున్నప్పుడు యిక్కడ పార్టుగీసు అధికారులచే నిర్బంధింపబడి, యిటీవల విడుదల చేయబడిన 50 మంది భారతీయులు హాంకాంగ్‌కు పోదలచారని వారి ప్రతినిధి శ్రీ సింగ్ చెప్పారు.

"వీరిలో చాలామంది మకావోలో జన్మించిన వారే. భారత్ కావున్నవారు హాంకాంగ్‌లో వున్నందువల్ల హాంకాంగ్‌లో శాశ్వతంగా వుండేందుకు అనుమతి లభిస్తుందని అనుకుంటాను. హాంకాంగ్‌లో ఉద్యోగము సంపాదించుకోవడంగూడా కుదురుతుంది. ఇంతకు మునుపే యింకేమి చేయగలమా మాకు తోచడం లేదు. మకావోనుండి త్వరగా వెళ్లిపోయేందుకు వసతి కల్పించవలసిందిగా పోర్చుగీసు అధికారులతో భారతీయులు చర్చించారు." అని శ్రీ సింగ్ చెప్పారు.

మూడు నెలలలోగా మకావో వదలిపోవాలనే పరతుపై భారతీయులు నిర్బంధంనుండి విడుదలచేయబడినారు.

ముఠాతత్వాలు కట్టిపెట్టి ఐక్యతతో పనిచేయాలి

చిత్తూరు జిల్లా కార్యకర్తలకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి హితవు

చిత్తూరు, మే 19: చిత్తూరు నియోజకవర్గంలోక సభ ఉపఎన్నిక అవకాశమును బాగుగా వినియోగించుకొని, కులమతి, మతాతీతత్వములు విడనాడి ఐక్యతతోను, నీతి నిజాయితీలతోను మా ప్రవర్తించాలనీ, అలాచేస్తే కాంగ్రెసు అభ్యర్థి తప్పక 50 వేల మెజారిటీతో నెగ్గగలడని తెలుపు దృఢవిశ్వాసమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ కాంగ్రెసు భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

గత ఎన్నికలలో చిత్తూరుజిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవుటకు కాంగ్రెసు ఆదేశములు, ఆదర్శములు పాటించిన ఫలితములు ప్రజాసామాన్యమున కందజేయక పోవడమే ముఖ్యకారణమన్నారు. కాంగ్రెసులోని కులతత్వ విభేదములు రెండవ కారణమన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆదికేశవులనాయుడు స్వాగతం చెప్పారు. మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గత ఎన్నికలలో జరిగిన అక్రమాలను వివరించారు. శ్రీ ఆదికేశవులునాయుడు వందనసమర్పణచేస్తూ, ర, కి సంవత్సరములలో జాకీపడిన శిక్షపట్టగా బకాయిలను ఒకేదఫా కట్టమని ఒత్తిడి జరుగుతున్నదని, ఈ విషయాన్ని సూచి పునరాలోచించి ఉత్తర్వు జారీ చేయాలని కోరారు.

పంచాయతీరాజ్ చట్టసవరణ

ముఖ్యమంత్రి జిల్లా పరిషత్ సభ్యులతో ముచ్చటిస్తూ, పంచాయతీరాజ్య పరిపాలనను పరిఆయన పొయిలో తెచ్చుటకు చట్టసవరణలు ప్రయత్నము జరుగుతున్నకున్నారు. పంచాయతీ రాజ్య పాలనకు సంబంధించిన ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు నూతన దృక్పథము పలవర్చుకొని నిస్వార్థ సేవానిరతితో, దృఢసంకల్పముతో పనిచయటం అవసరమని కోరిక వ్యక్తంచేశారు. పరిషత్ ఛైర్మన్ శ్రీ బాధమునిరెడ్డి స్వాగతపత్రమును ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి సమర్పించారు.

వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ బలరామిరెడ్డి, ఇంజనీరుతో కలిసి మంచినీటిని పరిపరాచేసి రిజర్వాయర్ ను చూచివచ్చారు. రిజర్వాయర్ నుండి నీరు కారిపోతున్న విషయమై త్వరలో తగుచర్య తీసుకొనవలసిని, యిలాటి లోపభూయిష్టమైన పనులు అవసరమా కరమని, యిందుకు బాధ్యులైనవారిపై తగుచర్య తీసుకొనుటకు వెనుదీయమని, రిజర్వాయర్ సర్వేర్ సమగ్రమైన రిపోర్టును తమ కందజేయమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పరిషత్ ఛైర్మన్‌కు చెప్పారు.

పాఠశాల భవన ప్రారంభోత్సవం

అనంతపురం పరవారిపేటలో నూతనంగా నిర్మించబడిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనమునకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామీణ ప్రాంతములలో యిలాటి విద్యావ్యాప్తి ప్రజల సైతిక్యాభివృద్ధికి నిదర్శనమన్నారు. ప్రాథమిక విద్యావ్యాప్తికి ప్రజలు ఐచ్ఛికంగా తోడ్పడాలన్నారు ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. చంగల్రాయనాయుడు అధ్యక్షత వహించారు. జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. ఆంజనేయులునాయుడు స్వాగతం చెప్పారు.

శ్రీ బాధమునిరెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. మంత్రి శ్రీబలరామిరెడ్డి పాఠశాల లేబొరేటరీని తెరచారు. శ్రీ ఆదికేశవులునాయుడు గాంధి, నెహ్రూ చిత్రపటాల నావిష్కరించారు శ్రీఎస్, ఆర్. శాస్త్రిగారు విద్యుచ్ఛక్తి పరఫరా విషయమై ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

సాయంత్రం అశోకమైదానంలో శ్రీ చెంగల్రాయనాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రికి, యువజన కాంగ్రెసు తరఫున శ్రీ మునిస్వామిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. శిస్తువసూళ్లు విషయమై రైతులనుంచి వసూళ్లు నిలిపివేయాలని కోరారు.

మకావోలోని భారతీయుల స్థితి

మకావో, మే 20: గోవాలో భారత్ తగ్య తీసుకున్నప్పుడు యిక్కడ పార్టుగీసు అధికారులచే నిర్బంధింపబడి, యిటీవల విడుదల చేయబడిన 50 మంది భారతీయులు హాంకాంగ్‌కు పోదలచారని వారి ప్రతినిధి శ్రీ సింగ్ చెప్పారు.

"వీరిలో చాలామంది మకావోలో జన్మించిన వారే. భారత్ కావున్నవారు హాంకాంగ్‌లో వున్నందువల్ల హాంకాంగ్‌లో శాశ్వతంగా వుండేందుకు అనుమతి లభిస్తుందని అనుకుంటాను. హాంకాంగ్‌లో ఉద్యోగము సంపాదించుకోవడంగూడా కుదురుతుంది. ఇంతకు మునుపే యింకేమి చేయగలమా మాకు తోచడం లేదు. మకావోనుండి త్వరగా వెళ్లిపోయేందుకు వసతి కల్పించవలసిందిగా పోర్చుగీసు అధికారులతో భారతీయులు చర్చించారు." అని శ్రీ సింగ్ చెప్పారు.

మూడు నెలలలోగా మకావో వదలిపోవాలనే పరతుపై భారతీయులు నిర్బంధంనుండి విడుదలచేయబడినారు.